విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — సెప్టెంబరు ౧౪ వ తేది ౧౯౩౬ సోమవారము — అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ — ట్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. — సంచిక ౩౭

శా. శ. ౧౮౫౮ == శ్రీధాత సం॥ అధిక భాద్రపద బ॥౮ సోమవారము == ౯ ఆబాన్ ౧౩౪౬ ఫ.

సామ్యవాద వ్యవస్థయే శరణ్యము

ధనాఢ్యులకు లొంగిన వ్యవస్థలో సహకారోద్యమము వృద్ధికాదు

సహకార శాఖయొక్క ౧౩౪౫ ఫ. నివేదికలో సహకార శాఖాధికారి అభిప్రాయము

మ. ఘ. వ. నిజాము గారి రాష్ట్రమునందు సహకారోద్యమము ప్రారంభించబడిన తర్వాత, ఆ సహకార శాఖాధికారిచే ప్రకటించబడుచున్న నివేదికలలో ఇరువదవది ౧ షహరేవరు ౧౩౪౪ ఫ. నుండి ౩౧ ఆబాన్ ౧౩౪౫ ఫ. వరకు ఈ ఉద్యమముయొక్క స్థితి ఎట్లుండినది యు తెలుపుచున్నది.

అపజయములు

నివేదికను ఉపసంహరించుచు, నివేదిక కర్తయగు సహకార శాఖాధికారి (రిజిస్ట్రారు) సహకారోద్యమముయొక్క అపజయములను ఒప్పుకొనుచు, వాటికి కారణము నిట్లు ప్రస్తరించినారు: "మనదేశమువంటి దేశములో సహకారోద్యమము ధనాఢ్యుల ప్రాబల్యమే ముఖ్యముగా గల సాంఘిక వ్యవస్థచే ఏర్పడిన బంధములనుండి తప్పించుకొనజాలదు. ఈ సాంఘిక వ్యవస్థ విధించు లెక్కప్రకారము చేసికొన్న ఒడంబడికల నతిక్రమించరాదను సూత్రముపై జీవించుచున్నవి. ఏదేశములోనైనను పరిస్థితులు విషయములో ఆదేశములో నవలంబించబడు సంకోచ వ్యాకోచములు లేని ... రిదయున్నపుడు అప్పుడుతీసు ... కలవ ... భారము ఎక్కువపడుచుండుట స ... ఇదే ... పోయిన రెండేండ్లుగా మనము పరపతిసంఘములను పీడించుచున్నది. స ... రకులధరలు పడిపోవుటవల్ల చెలామణిలోనుండు డబ్బు చాలతగ్గినది. ఇందుచే పలుమారులు అప్పులు చేయవలసి వచ్చుచుండు వ్యవసాయకుని ఆర్థికస్థితి దివాలాతీయు స్థితికివచ్చినది. ప్రకృత్ ... ఆపదలతోకూడ వర్షాది ప్రాతికూల్యములచే పంటలుకూడ పలుమారులు తగ్గుచుండుటవలన, త్వరలోనే వ్యవసాయకుడు......గత్యంతరము లేక తన కప్పిచ్చిన వానితో మబ్బు లెక్కలో చేసికొనవలసిన ఒడంబడిక ... చనుటకై తన యావదాస్తిని త్యాగము చేయవలసినస్థితి రాగలదు. అనేక పరపతిసంఘములు భగ్నములగుటకును, వాటిసభ్యులు దివాలాతీయుటకును మూలకారణమిదియే. సంఘముభారల దురదృష్టమునుచూచి అయ్యోపాపమనవచ్చును, కాని దాని ఆర్థికవ్యవస్థ ఇపుడున్నట్లు ఉండునంతకాలము, అది వ్యవసాయకులు వారి యాస్తిని కోల్పోకుండ కాపాడజాలదు." ఈ వాక్యము లన్నియు మార్క్సు గారి సిద్ధాంతమునవలె, సామ్యవాదమువైపు తూగుచున్నది.

కాబట్టి, సహకార శాఖాధికారి తుదకు "పరపతిసంఘములచే రైతులయొక్క కష్టములు తొలగునని, మాటచెప్పి తృప్తిపరచజాలుటయేయగును" అను నిశ్చయమునకు వచ్చినారు. "చెప్పుకొనదగిన లాభమేమైనను కలుగవలెనన్న వ్యవసాయపు సహకారము ఇప్పటికంటె శ్రేష్ఠతరమునైన అమ్మకపు పద్ధతులలోను స్థాపించబడవలెను." అని సూచించుచున్నారు. ఈ క్రొత్తగా సూచించబడినమార్గమును "సహకారోద్యమముయొక్క "పాజిటివ్ పోల్"" అని అనుచున్నారు. "సహకారపద్ధతి అమ్మకపు ప్రణాళికలో పేంబరకపు విస్తరణము ... ఎరువుల ను, పనిముట్లను పంచిపెట్టుటయు, పంటలు సిద్ధమగుటకు ముందును, తర్వాతను కొద్దికాలములో తీర్చుటకు అప్పు నిచ్చుటయు చేయును...ఇపుడు గ్రామములలోనుండు పరపతిసంఘములు సంపూర్ణముగ సంస్కరించబడి అమ్మకపు కేంద్రసంస్థలయొక్క సంగ్రహశాఖలుగను, విక్రయశాఖలుగను ... చేయబడవలెను."

"కావున ప్రభుత్వమువారును ప్రజలును ఈ రాష్ట్రములో సహకార పద్ధతిన అమ్మకము చేయించుటకు మార్గములన్నిటిని కనుగొనవలెను. ఎంతో విశాలమును, ఫలప్రదమునునగు ఈ పద్ధతియందు ఏదో కొద్దిప్రారంభము తప్పమరేమియు చేయబడలేదు" అని అనుచు సహకార శాఖాధికారి "సహకార విక్రయ సంఘములు ఏర్పాటు చేయబడిన చోట్లలో ఈ శాఖవారు ప్రజలనుండి ప్రోత్సాహకరమైన సహాయమును పొందినారు." అని ప్రస్తుత పరిస్థితులలో సహకార విక్రయపద్ధతికంటె వేరుశరతిగ లేదని సూచించినారు.

మనరాష్ట్రములో సహకారోద్యమము ఎక్కువగా వడ్డీ వ్యాపారమునే ఆశ్రయించియున్నది. ఎక్కువగా వ్యవసాయవృత్తి నవలంబించియుండు గ్రామజనులలో వడ్డీవ్యాపారము సరిగా సాగవలెనన్న కాలము సుభిక్షముగా నుండుట ముఖ్యము. కాని నివేదిక సంవత్సరములో రాష్ట్రములో అతివృష్టిచే భూములలో నీరునిలిచి పైరు పంటలు వృద్ధికాలేదు. ముఖ్యముగా నల్లరేగడి భూములలో ఈ అవస్థ హెచ్చు. ప్రత్తి వేరుసెనగలు సరిగా పండనందుచే ప్రభుత్వమువారు కొన్ని తాలూకాలలో నూటికి ౨౫వంతులు ఖరీఫుకిస్తును ౭రా యిందా ఉంచవలసి వచ్చినది. ఖరీఫుపంట రూపాయలో ౯ అణాలవంతునను, రబ్బీ ౧౦ అణాల వంతువను ఉండెను. ప్రత్తి రూపాయలో ౯ అణాలున్ను, గోధుమలు ౧౦ అణాలున్ను, జొన్నలు ౯ అణాలున్ను, ఆముదాలు, వేరుసెనగలు ౧౦ అణాలున్ను పండెను. తెలంగాణాలో కొన్ని భాగములలో పంటలు చాలా చెడెను. ధరలు కూడ పూర్వమువలెనే తక్కువగ నుండెను. తక్కువపంటలు తక్కువధరలు—వీటిమధ్య రైతుయొక్క ఆర్థికస్థితి ఎట్లుండెనో, అట్టిపరిస్థితుల మధ్యలో వడ్డీవ్యాపారము ఎంతమాత్రము సరిగా సాగునో సులువుగా ఊహించవచ్చును.

ఇట్టి కాలపరిస్థితులవల్ల సహకారోద్యమమునకు తగిలిన దెబ్బలను గమనింతము. "హైదరాబాదు కోఆపరేటివ్ డామినియన్ బ్యాంకునకు "నివేదిక సంవత్సరాంతమున వసూలుకావలసియుండిన వడ్డీమొత్తము రూ ౧౮౭౩౯౭౪ లు. ఇది చాల పెద్దమొత్తము. ఇందులో కొంతభాగము వసూలగునను నమ్మకముకూడ లేదు." అని నివేదికలో చెప్పబడినది. ఈ సంశయగతమునైన వడ్డీమొత్తములు ఒకవేళ రానిచో కలుగు నష్టపుదెబ్బను తట్టుకొనుటకై ఒక సంవత్సర కాలముకంటె మించిన కాలమునకు లెక్కచూపగా అగులాభము అయినట్టి ౧౨౩౪౫౦ లు లాభముక్రింద పంచిపెట్టబడకుండ నష్టపూరక నిధిలో చేర్చబడినవట.

ఇట్లు "ఈ కేంద్రమునందుండు బ్యాంకునను సరించి అవియు [తక్కిన సెంట్రల్ బ్యాంకులను] అనేక సందర్భములలో తమ పరపతిని కాపాడుకొనుటకై లాభములను పంచిపెట్టదగినవారలకు లాభములను పంచిపెట్టలేదు. మెచ్చుకొనదగినంత శీఘ్రముగ అవి తమనిలవధనమును వృద్ధిచేసికొనుచు, తమకు వసూలగునను నమ్మకము లేని అప్పుమొత్తములను తుడిచివేయుటకు శక్తిని సమకూర్చుచున్నవి. సంశయగ్రస్తములగు బాకీలు పాతబ్యాంకులకు చాలా ఎక్కువైనవి." "సెంట్రల్ బ్యాంకులు సహకారసంఘములకిచ్చిన అప్పులు రూ ౫౭౮౯౫౭ లు. (పూర్వసంవత్సరము అనగా ౧౩౪౪ ఫ. లో రూ ౫౬౦౨౭౪ లు). ఇక వాటినుండి అసలులోకి వసూలైనది పూర్వసంవత్సరములో రు ౭౯౩౯౬౩ లు అయియుండగ, నివేదికవత్సరములో ౫౭౭౩౧౧ లు అయియుండెను. వడ్డీ పూర్వసంవత్సరము ౬౦౩౭౯౧ లు వసూలయియుండ, నివేదిక వత్సరమున రూ ౪౧౭౩౯౬ లుమాత్రమే వసూలయ్యెను. ఇట్లు వడ్డీమొత్తము పూర్వసంవత్సరములోకంటె తగ్గుటకు కారణము ఏమనగా, మంచి ఆర్థిక పటుత్వములేని అనేకములైన సహకారసంఘములు తిరిగి చెల్లించిన మొత్తములు సహకారశాఖయొక్క సలహాపై మొదట అసలు లెక్కలోకి చెల్లించబడినవి. ఈ లెక్క అనుమానగ్రస్తములగు సందర్భములన్నింటిలోను వడ్డీలెక్కకంటె ముందు అసలు మొత్తమునే చెల్లువేయుచుండవలెను అను మంచి వడ్డీవ్యాపారపుపద్ధతికి అనుగుణముగనున్నది. సహకారసంఘములు దివాలాతీయు స్థితిలోనున్న సందర్భములలో సెంట్రల్ బ్యాంకులు వడ్డీలెక్కకట్టుట మానివేసినవి."

మరికొంతదూరముపోయిన తర్వాత నివేదికలో సంగారెడ్డి, మెదకులలోని సెంట్రల్ బ్యాంకులు తమకు రావలసిన బాకీలను సకాలమునకు (ఇవ్వనివారి విషయములో గట్టిచర్యకై కొనవలసిన ఎడారిలో పడినవై) తమ ఖాతాదారులు తమవద్ద దాచిపెట్టుకొన్న డిపాజిట్టు మొత్తములను సకాలమున చెల్లించలేకపోవుటకూడ తటస్థించినట్లు చెప్పబడినది.

ఇక సహకారసంఘములవద్ద పూర్వసంవత్సరములో రు ౫౧౬౧౯౭ లు అసలు వసూలు కావలసినది బాకీపడియుండగ ఈసారి రూ ౭౯౭౬౬౫౪ లు ఉండెను. వడ్డీ పూర్వసంవత్సరము రూ ౧౦౯౯౩౮౧ లు వసూలుకాకయుండెను. ఈసారి ఈమొత్తము రూ ౧౧౧౧౫౬౫ కు హెచ్చినది. వడ్డీబాపతు బాకీ ఇట్లు హెచ్చుటకు కారణము సెంట్రల్ బ్యాంకులు వసూలుచేయుచున్న మొత్తములను వడ్డీబాపతుక్రింద జమకట్టక అసలుక్రింద చెల్లుపెట్టుకొనుటయే అని చెప్పబడినది. మొత్తము వడ్డీ అసలు సంఘములనుండి సెంట్రల్ బ్యాంకులకు రావలసినవాటిని సెంట్రల్ బ్యాంకుల సొంత మూలధనముతో పోల్చగా వాని కొంత బాగుపడినను చాలా మందముగా బాగుపడుచున్నవి. పూర్వసంవత్సరములో రావలసినవడ్డీ అసలు మొత్తము రూ ౬౩ లక్షల ౬౧ వేలు, సొంతమూలధనము రూ ౧౭ లక్షల ౫౧ వేలు. ఇదే నివేదిక సంవత్సరములో రావలసినవడ్డీ అసలు మొత్తము రూ ౬౧ లక్షల ౫౧ వేలు. సొంత మూలధనము రూ ౧౯ లక్షల ౫౭ వేలు. ఇట్లు ఈ వార ఇంతమందముగ బాగుపడుటకు కారణము నివేదికలో చెప్పబడినదేమనగా ... ప్రతిసంవత్సరము ఆర్థికదుస్థితి సెంట్రల్ బ్యాంకులకు ఆధారములవంటివగు గ్రామ పరపతిసంఘములకు నష్టము కలిగించుటయే. ఇప్పుడు సంగారెడ్డి, మెదకు, రాయచూరు, గుల్బర్గా, నల్లగొండ, హింగోలి, వరంగల్లు, ఔరంగాబాదు, జాల్నా, పర్భణి ఈ కేంద్రములలోనే సెంట్రల్ బ్యాంకులు ప్రమాదావస్థలో నున్నవని చెప్పబడినవి. రాయచూరు, గుల్బర్గా, వరంగల్లు, ఔరంగాబాదు, జాల్నాలలో బ్యాంకులు మెల్లిగా బాగుపడుచిహ్నములు కనిపించినను, వాటిపై రావలసిన బాకీలభారము వాటిని క్రుంగదీయుచున్నట్లు నివేదిక చెప్పుచున్నది. "ఋణపరిష్కారము చేసి ... పనిచేయుచుండిన అధికారులు ... రానిచో, ఆవిషయమై సారి దుస్తరభారముక్రింద క్రుంగినను ఆశ్చర్యములేదు." సంగారెడ్డి

౧౦ వ పేజీ చూడుము

లేఖలు

శుద్ధి సంఘముల యావశ్యకత

శుద్ధిసంఘములు లోవరాంధ్ర దేశమందు స్థాపించియున్నను, మన నిజాంరాష్ట్రములో అట్టి సంఘములు లేకపోవుట శోచనీయము. మహారాష్ట్రమున శుద్ధివిషయము ఆర్యసమాజమువారే చాలా శ్రద్ధవహించుచున్నారు. ఎన్ని హరిజన సంఘములున్నను, వారివిద్యకై అభివృద్ధికై అంటరానితనమును పారద్రోలుటకై ప్రయత్నములు సల్పుచున్నవి, కాని అన్యమతముల స్వీకరించిన హిందువులను, శుద్ధిగావించి తిరిగి మన హిందూమతములలో చేర్చినట్లు, వార్తలు ప్రకటింపబడుటలేదు. ఇటీవలనే వరంగల్ హనుమకొండలయందు ౫౦౦ మంది హరిజనులు మహమ్మదీయులైనటులను, దీనిపై పీసజకీరన్న పంతులుగారు శ్రద్ధగైకొనినట్లును గోలకొండ పత్రికయందు స్వకీయవిలేఖరివార్తవలన తెలియుచున్నది. ఈరెండు గ్రామములలో ౫౦౦మంది మతాంతరులైన మొత్తము రాష్ట్రమందుగల యిరువది ఐదులక్షల హరిజనులగతియేమి? ఈ మతాంతరవ్యాప్తి గాంచి గాబోలు. బి గద్వాల సిద్ధాంతిగారు హరిజనులను, బావులవద్దకు, దేవాలయములవద్దకు రానీయముగదా? వారు కిరస్తానులుగనో, తురకలుగనో మారినప్పుడు యెట్లు ప్రవర్తింపవలెనని, సనాతనులపై సవాల్ మన గోలకొండ పత్రికయందు ప్రకటించియున్నారు. సనాతనులు యేమి సమాధాన మొసగెదరో చూడవలసియున్నది. ఇటీవలనే బెజవాడనుండి వెలువడు "భారతీయ వైశ్య" పత్రికయందు ఆంధ్రశుద్ధి సంఘమువారు చేసిన పనిని గూర్చి ప్రకటించుచు రెండున్నరసంవత్సరములలో ౪౦౦ కుటుంబములను తిరిగి మనహిందూమతములో చేర్చినట్లు ప్రకటించిరి. ఈశుద్ధిసంఘమునకు కార్యదర్శి ఉప్పుటూరి వెంకటపున్నయ్య శ్రేష్ఠి, ప్రచారకులు సుబ్రదు వెంకయ్యగారు-వీరలు చాలా శ్రద్ధగైకొనుచు కొంతవరకు మనహిందూసంఘమును కాపాడుచున్నారు. పై సంఘమువలెనె మన నిజాంరాష్ట్రములో ఆంధ్రజనులెల్లరు శ్రద్ధవహించి మనరాష్ట్రములో, నిజాంరాష్ట్రాంధ్ర శుద్ధిసంఘములు స్థాపించి.సంఘముద్వారా ప్రచారముసల్పిన వేలమందిని కాపాడకున్నను, కనీసము వందలమందినైనను, మనహిందూసంఘమునుండి చీలిపోకుండ చేయగలము.

ఒక ఆంధ్రుడు.

శ్రీ శివగంగస్వామివారి ఆంధ్రాభిమానము

మైసూరు రాజ్యములో శృంగేరిపీఠముతర్వాత శివగంగ పీఠము ప్రాముఖ్యమైనది. ఈపీఠాధిపతులు పూర్వాశ్రమమున ఆంధ్రులు. ములికినాటి బ్రాహ్మణులట వీరు యీమధ్య ఆంధ్రదేశమంతటను ప్రచారము చేయుచున్నారు. నిరుడు కృష్ణాజిల్లా ఆంధ్రమహాసభా సందర్భమున బందరులో శ్రీవారిదర్శనము చేసి యుంటిని. ౧౦౪ లక్షల మైసూరు ఆంధ్రులభాషను గురించి ప్రస్తావించియుంటిని. స్వామివారు గొప్ప ఆంధ్రభాషాభిమానులు. మైసూరు రాజ్యములో ప్రజలు సనాతనులుగనే చాలవరకుందురు. ఆంధ్రభాష అభివృద్ధికై ప్రతి మైసూరుఆంధ్రుడు పాటుపడవలెనని స్వామివారు శ్రీముఖమును ప్రకటించెదమని నాతో చెప్పియుండిరి. శ్రీవారి పర్యటన సందర్భములో మతప్రచారముతోబాటు ఆంధ్రభాషాభివృద్ధిగూర్చి ఆంధ్రరాష్ట్రములోను తెలంగాణములోను కూడ ప్రబోధించెదరుగాక యని స్వామివారిని ప్రార్థించుచున్నాడను,

సుకర్ల శ్రీరామనృసింహం.

ఏదో పెటకం పెట్టేడు మా వాడు

తేది ౪-౯-౩౬ గోలకొండపత్రికలో "ఒక అసత్యప్రచారము కథ" అని ప్రస్తుతము గోలకొండపత్రికలో పనిచేయుచున్న వెంకటరమణశర్మగారొక వ్యాసము ప్రకటించారు. జవాబుకు "సవాల్" చేశారుకూడా!

అసలు డాక్టరు కామేశ్వరావుగారింట సమావేశమైన మిత్రులంతా భోజనానికొరకు. బ్రాహ్మణమిత్రులు అలాంటి సందర్భాలలో బ్రాహ్మల కింతసేపటికీ విస్తళ్లెంతసేపటికి వేస్తారు, విజయనగరపు జెల్లపావకాయ ఎంత కాయ పచ్చళ్లేసుకుంటేలావుంటారో కిందామని అయుద్దామేతప్ప అక్కడేమీ సీరియస్ సబ్జక్టు డిస్కషన్ చెయ్యడంగాని, రాజకీయాలు చర్చించడముకాని యేదీవుండదు. కాకపోతే దిలాసాకబుర్లు మాట్లాడుకోడంతప్ప. పైగా అందరూమిత్రులే. ఇందు ద్వేషాలకుగాని దెబ్బలాటలకుగాని అవకాశమేలేదు. ఒక చర్చేమిటి అన్నివస్తాయి అంతకుముందే గాంధీగారు-మంగళవాని పేచీయేదో పత్రిక అక్కడ పడేసివుంటేచూచి, ఈగాంధీగారికి యేపిచ్చిపడితే ఆదేపిచ్చిఅని అనుకొన్నామనుకొనండి. అదేవిన్న అవ్యక్తుడెవడైనా సందర్భముసంగతి తెలియక ఫలానివాడు మహాత్మాగాంధీనిపిచ్చివాడంటున్నాడని పత్రికలో ప్రకటిస్తే యెంత బాగావుంటుందో విచారించండి.అలాగేవచ్చింది పైవిషయముకూడా మామిత్రునితో ప్రసంగము. అది పత్రికకెక్కించి సమాధానాలకు సవాల్లువేయవలసిన విషయమేకాదని అక్కడ సమావేశమైనసహృదయులకు మిత్రులకెవరికిని కనుగొనినను తెలియగలదు, ఇక,యింతదూరం వచ్చింతరువాత నిజము పాఠకుల కెరిగించకపోతే వీరన్నట్లు నిజంగా మేమేమైనా గోలకొండపత్రిక విషయమై ప్రతికూల ప్రచారము చేస్తున్నామేమోనని పాఠకు లపోహపడవచ్చును.

అసలువిషయమిది.వీరిమిత్రులే అక్కడ గోలకొండపత్రికప్రకటన విషయమెత్తింది.ప్రొఫెసరు సీతారామయ్యగారు తమాషాగా నేనన్నట్లు వీరు వ్రాస్తూనే,వారిప్రొఫెసర్ దర్జాకు శోభ వస్తుందేమోనని అన్నట్లువ్రాశారు.

సరిగారిసఖ్యం సాధించటానికి వక్కళ్లా పుచ్చుకొనలేదుకాని, సహృదయు దేవరకు వీరబెట్టెదరు తృప్తిపొందుదు వాక్యమునదమునకు వొప్పుకొనరు. సీతారామయ్యగారు కాని నేనుకాని హాస్యోక్తిగా మాట్లాడినమాటలయునకు విలేఖరులలో పాలోపములనే చదువుచేతి యుక్తిమేకాని, ఆక్షేపించవలయునని ఉద్దేశమెన్నటికిని కాదు నేను గోలకొండ పత్రిక ప్రత్యక్షమైనప్పుడు వ్యాసాలు వ్రాయుచుండును గనుక అవిశేషించి అన్నమాటలు (తప్పులువ్రాస్తుంటారన్నది) నాకు వర్తిస్తాయి. అంతేకాని పత్రికను మీదవేసికొని రావడమునకు పత్రికను ఆక్షేపించుట యెన్నడునుకోజాలదు.

కథకుల సమావేశమునకు నేను వెళ్లజాలక పోవుటచే ఆగస్టు తే ౨౮ శుక్రవారంనాటి ఆంధ్రపత్రికలో మొదట యీవివరములన్నీ చూడగలిగితిని. అందు ఆధ్యక్షకోపన్యాసమున పేర్కొనబడిన పేర్లలో నాపేరుకూడ చూడనట్లు జ్ఞాపకము. ఆ వెంటనే ప్రకటింపబడిన గోలకొండ పత్రికకూడ నాకువచ్చును గనుక తే ౩౧ ఆగష్టు సోమవారపు గో॥ పత్రికలో వ్యా॥వి॥ అని ప్రకటించినవ్యాసములో ఆపేర్లు ప్రకటించి అందు నాపేరు మరొకరిద్దరిపేర్లనుగూడ వదలివేయబడి యుండినట్లు చూచినట్లు జ్ఞాపకముండి, నిజాంరాష్ట్రీయుడను కానని వదలివేసితిరో? వారు నాపేరును వదలివేసి చదివిరో? మీకు వినిపించలేదో? అని అడిగిన మాటవాస్తవమే. అదైనా వీరు నిర్బంధించి అడిగితేనే చెప్పియుంటిని. అలాలేదన్నారు. కావలయునంటే పత్రిక కటింగుపంపుతా చూచుకొనమన్నారు. ఇది యీవిషయము.

యిలాగే! రెడ్డిహాస్టలులో నూట పదహార్లిచ్చినట్లు వ్రాసినందుకు నే నాక్షేపణచేసినట్లు వ్రాసియుండిరి. పెద్దచిక్కు తెచ్చిపెట్టేయవీరు ఈగోడుతో పరస్పరప్రసంగా లేమిటా అని యిప్పుడనిపించుచున్నది. వి॥స॥కవిగారికి రెడ్డిహాస్టలులో నూటపదియార్లు,జరీవుత్తర్యం సన్మానాలు సరిగ్గా వ్రాసిన విలేఖరి, మిత్రమండలివారిచే యొసంగబడిన సేల్వాలు జరీపట్టంచు ధోవతులు అని ఆంధ్రపత్రికలో వస్తే, నూతనవస్త్రాలు అని వొకమాటలో కొట్టివేశారేమయ్యా అని సరదాగానే అంటే, వారెట్లు వినిపించుకొన్నారో యేమో రెడ్డిహాస్టలులో నూటపదార్లిచ్చిన నేను ప్రొఫె దానిని నేనాక్షేపించితినని ప్రకటించారు.

[illegible] తెనాని వ్రాయువారికే విధామింపవలెను [illegible] కాని లేఖనిచ్చే అవసర మనస్పర్థలు కల్పించుతారు.

కే. వి. రమణరావు

[ఈచర్చ ఇంతటితో ఆపివేయబడుచున్నది. గో॥ ప॥ సంపాదకుడు.]

రాజరాజనరేంద్ర ఆంధ్రభాషానిలయము (హనుమకొండ) నకు

గ్రంథ సహాయము

మాగ్రంథనిలయమునకు భారతము ౭ సంపుటములు భాగవతము ౬ సంపుటములు భాస్కరరామాయణము మొదలగు గ్రంథములు తెప్పించి దయచేసిన డాక్టరు నరసింహాచార్యగారికి మా వందనములు

ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్సుమానేజరు కొండా వెంకట నరసింహమూర్తిగారు మాప్రార్థనమునాలించి దాదాపుగ ఇరువది అమూల్య గ్రంథములు మానిలయమునకు దయచేసిరి. ఇకను నిటువంటి తోడ్పడ వాగ్దానమును గావించిరి కావున వారికి మా కృతజ్ఞతా వందనములు.

బెజవాడ సరస్వతి ప్రెస్సుమానేజరు డి. సూర్యనారాయణగారు శ్రీకృష్ణభారతము మొదలగు పద్యగ్రంథములు లైబ్రరి ప్రచురణములు దాదాపు ౧౫ నిటుకు పంపిరి. వారి యౌదార్యమును ప్రశంసించుచున్నారము.

శేషాద్రిరమణకవులు బుషభయోగి చరిత్రము అను పద్యకావ్యమును ముద్రింపబడుచున్నారు. ముద్రణవ్యయము పూర్తిగా నొక గృహస్థుని భరింపవాగ్దానము గావించినాడు. ఇందువలనలభించు ౧౦౦౦ ప్రతులు మాగ్రంథనిలయమునకు ఉచితముగా సంక్రమింపగలవు. ఇట్టి తోడ్పాటుచేసిన కవులకును, గృహదాతలకు కృతజ్ఞులము.

విద్యాభిమానులగు కుందా కృష్ణమూర్తిగారు సికింద్రాబాదునుండి ఆంధ్రభూమియు [illegible] వాణివాణి మదరాసునుండి త్రివేణి [illegible] డకొడేడ్ ఇండియాలను ఆంగ్ల పత్రిక [illegible] యుత మారేపుండి వరవింగరావుగారు తమకు వచ్చు ఆంగ్లపత్రికలను నిలయమునకు దయచేయుచున్నారు. వీరికి కృతజ్ఞులము.

నేతి వెంకట సుబ్రహ్మణ్యం

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతా నం. తెలుపవలెను. లేనిచో జవాబు ఇవ్వబడదు. క్షమ. లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

గోలకొండ కవుల సంచిక

చందాదారులకు [illegible]
[illegible]

సిద్దిపేటలో

(ఒక విలేఖరి)

౨౧-౮-౩౬.

ఈగ్రామములో ఘుమారు రెండు నెలల నుండి మూలమూలలలో కలరా వ్యాధి పీడించు చుండెను. పదిరోజులనుండి క్రొత్తకేసులు వినబడుటలేదు.

మోదుకొండలో

నిజామాబాదు: మొహరు ౨౨:—

ఇబ్రాహీం పట్టణము క్రింది గ్రామమగు మోదుకొండ గ్రామములో గత్తగబాధకు గ్రామవాసులు గ్రామమువదలి వెళ్లిరి. ఈ సమయమున నిశ్శబ్దముగనున్న ఒక యింటిలో దొంగలుపడి రు. ౨౦౦ లు అపహరించిరి. పోలీసువారు దొంగలను అరెస్టు చేసిరి.

ఇబ్రహీం పట్టణములో

ఇబ్రహీం పట్టణము: మొహరు ౨౨

ఈగ్రామమున కిరుపైపుల గత్తర వ్యాపించియుండెను, కాని ఇపుడు కొద్దిగా నిమ్మళించినట్లు తెలియుచున్నది.

ప్రభుత్వ నిర్మాణశాఖవారి క్రొత్త నిర్మాణములు

మెదకు జిల్లాలో చేరిన పాపారమని గ్రామము ప్రసిద్ధపుతీర్థమందు "ఇన్స్పెక్షను బంగ్లా" అను దానిని నిర్మించుటకు నిర్మాణ శాఖమంత్రిగారు రు. ౧౨౦౦౦ లు అనుమతి చేసినట్లు తెలియుచున్నది.

దక్కన్ రిక్రియేషన్ క్లబ్బు

పైసంఘపు కార్యనిర్వాహక సభ, గోపాల పేట సంస్థానాధీశులగు శ్రీరాజా హన్మంతరావుగారి అధ్యక్షతన, బుధవారం సాయంత్రము సమావేశపరుపబడెను. బీదవిద్యార్థులకు, రెండు విద్యార్థివేతనములో సంగుటకై దరఖాస్తులు గైకొనుటకై నిశ్చయింపబడెను. బీదలకు ఉచితముగా బట్టలు, పుస్తకములు, నొసంగునందులకు, పోషకులకు సహాయకులకు, విజ్ఞాపనలంపబడెను. రాబోవు వార్షికోత్సవము సందర్భమున, గాత్ర (Vocal) సంగీతపు పోటీ నేర్పాటుగావింప నిశ్చయింపబడెను. అర్హతులవారు గెలిచినవారికొక, సువర్ణపతకము బహుమానముగా నొసంగుటకు వాగ్దానము గావించిరి. వార్షికోత్సవ కార్యక్రమము విపులముగా సిద్ధముగావింపబడెను. అధ్యక్షులకు కృతజ్ఞతతో సభ అంతమొందెను.

రూ. 10,000 లు గెలుపొందుడు

రూ. 5000-మొదటిబహుమతి (అంతా సరియైన జవాబుకు)

రూ. 2000. రెండవబహుమతి (ఒకతప్పు)

రూ. 1000. మూడవబహుమతి (రెండుతప్పులు)

బహుమతి(a) ఆదన హోమ్ ప్రింటింగుప్రెస్సు, అన్ని పరికరములు, టైప్పులతో సహాయున్న (b) పోస్టుద్వారా యింగ్లీషు నేర్చుకొనుటకు విద్యార్థి వేతనము. (c) రేడియోసెట్టులు, గ్రామఫోనులు, టైప్పురైటర్లు, మరియు కుట్టు [illegible]ము.

రూ. 1000-నాలుగవబహుమానము (మూడుతప్పులు గలవారికి)

రూ. 200-ఏజంట్లకు; అందరికంటెఎక్కువగా జవాబు పంపినవారికి.

రూ. 500-జవాబులు 10 గాని అంతకెక్కువ గాని పంపువారికి బహుమతులు.

రూ. 100-విద్యావిషయిక పుస్తకముల అయిదు బహుమానములు.

ఆఖరుదినము. 19-9-36 ఫలితములు. 26-9-36

ఈక్రింది ఆరువిషయములను తెలుపు పేర్లుగలవు. వాటిని ప్రాముఖ్యతనుబట్టి యీక్రిందిగడులలో వరుసగా అమర్చవలయును.

ఇంగ్లీషు, భూగోళ శాస్త్రము, దేశచరిత్ర, గణితము, బీజగణితము, సైన్సు.—

మొదటిపదము అమర్చబడియే యున్నది. మిగిలిన అయిదు పేర్లను వరుసగా వ్రాయునది.

1 ఇంగ్లీషు	2	3	4	5	6

సీలు చేయబడిన జవాబు "బేంక్ ఆఫు హిందూస్థాన్ లిమిటెడు బొంబాయి వారివద్ద యుంచబడినది.

నిబంధనలు-(౧) ఒకరూపాయి ప్రవేశరుసుము మనియార్డరుద్వారాగాగాని పోస్టలు ఆర్డరు [illegible] గాని పంపవలయును. (2) ఎన్ని జవాబులైనను ఒకకవరులో పెట్టి అన్నిటికి మొత్తము రుసుము మనియార్డరుగాని పోస్టలార్డరుగాని పంపవలయును,

(3) [illegible] యిక్రింద చూపబడిన కోయింతర జవాబులకు తెల్ల కాగితముమీద వ్రాసిగాని టైప్పుచేసిగాని పంపవలెను మనియార్డరుమీద ప్రవేశములమీద జవాబులమీద [illegible] ఒకేమాదిరిగా యుండవలయును మొదట ప్రవేశమునకు పైభాగమున మొత్తము ఎన్ని ప్రవేశములో వ్రాయవలయును ప్రవేశములనుబట్టి బహుమతులు మారుచుండును [illegible] రూ 1000. లకు తగ్గకుండా బహుమతి యివ్వబడును విషమస్థితులలో ఒకేవిధము [illegible] బహుమతి మొత్తము పంచియియ్యబడును

[illegible] నిర్ణయము అంత్యమగుటచే న్యాయరీత్యా ఆ దరుధానికి బద్ధులుగా [illegible] (8) ప్రవేశరుసుము తిరిగియివ్వబడదు, (9) సహేతుకమైన ఉత్తరములకు, జంట పో[illegible] పంపినయెడల జవాబివ్వబడును. (10) [illegible] వారికి దీనిజవాబు తెలియదు. [illegible] నిబంధించబడినది.

[illegible] బొంబాయి

[illegible] 1700 [illegible]

స్థానికవార్తలు

లండన్ విద్యాపీఠ శతాబ్దోత్సవము

ఉస్మానియా విద్యాపీఠ ప్రతినిధి

ఉస్మానియా విద్యాపీఠము ప్రొ వైస్ చాన్సలరగు డాక్టరు మెకన్జిగారికి అస్వస్థతగానుండుటచే లండన్ విద్యాపీఠము శతాబ్దోత్సవ సమావేశములో పాల్గొనజాలరు. కావున వీరికిబదులు ప్రస్తుతము లండన్ కేంబ్రిజిలోని వాసులుగానున్న డాక్టరు రజీవొద్దీన్ సిద్దీఖీగారు పైసభలో ప్రతినిధులుగా పాల్గొనుటకు అనుమతియొసగబడినట్లును నివాసస్థానమునుండి రాకపోకల వ్యయములను, ప్రతిరోజు ౨౦షిల్లింగులు భోజనఖర్చులక్రింద ఇచ్చుచుండగలరు

శాసనసభలో నూతనసభ్యులు

౧౩౪౪ —౪౫ ఫసలీకొరకు శాసనసభలో నియమించిన ఇరువురి న్యాయవాదుల సభ్యత్వము అజూరు ౨౪తేది ౧౩౪౬ఫసలీవరకు తీరిపోవును. కావున రాబోవు సంవత్సరమునకు [౨౦అజూరు ౧౩౪౬ఫసలీనుండి ౨౩ఆజూరు ౧౩౪౭ అజూరువరకు] నూతన న్యాయవాదులను సభ్యులుగా ఎన్నుకొనవలసియున్నది. ఇందుకు హైకోర్టున్యాయమూర్తులగు నవాబు ఆస్గరయార్జంగుగారి ఆధిపత్యమున హైకోర్టులో ౨౫అజూరు ౧౩౪౫ఫ. రోజు సమావేశముకాగలదు. కావున హైకోర్టున్యాయస్థానమున పైరవిచేయు హక్కుగలవారును, ఎల్ ఎల్.బి లును, మరియు బారిష్టరులును [న్యాయవాదవృత్తి అవలంభించినవారలు] పైసమావేశదినమున పాల్గొని తమఅభిప్రాయములను వెలిబుచ్చగలందుకు హైకోర్టువారుకోరుచు ఒక ప్రకటన చేసినారు.

వారసులులేని కొన్ని గ్రామాల వ్యవహారము


ఖానూను లావార్సు ౧ నంబరు ౧౩౩౩ఫ. దఫా౩ [జిమను౨] అనుసరించి లావార్సుఆస్తిగా ప్రభుత్వమువారిస్వాధీనములోనుంచబడిన గుల్బర్గాజిల్లాలోని జాగీరు గ్రామమగు ఝూంగిగ్రామమునకు మీర్ అహమదలీఖాన్ గారు వారసులని స్పష్టపడినందున ప్రధానామాత్యులవారు వీరికి జాగీరుపైహక్కునొసంగిరి.

పైనుదహరించిన శాసనరీత్యా ప్రభుత్వమువారి స్వాధీనములోనున్న ఈదిగువ గ్రామాదులకు సైమిర్ ఇమ్దాదుఅలీఖాన్ జాగీరుదారుగారిని వారసులుగా స్పష్టపడినందున ప్రధానామాత్యులవారు అధికారమొసంగిరి:— బిం[illegible] కోలితాలూకాలోని గ్రామముల గుడ్డురాడు మరియు వేసరి, మొమినాబాదు తాలూకాలోని గ్రామములగు [illegible]గావూరు మరియు వ[illegible]ల్లూట.

గోలకొండ పత్రిక

ఖాతనామ సం॥ అధికభాద్రపద బ॥ ౧౪

సోమవారము



నిర్బంధోచిత ప్రారంభవిద్య

అక్బరలీ బ్యారిష్టరుగారును, ధర్మవీర వామన రామచంద్రనాయకుగారును నిర్బంధోచిత ప్రారంభ విద్యాశాసనమును ప్రవేశపెట్టుటకై ప్రభుత్వమువారి సెలవును కోరినారు. ఇట్టి యుత్తమ విషయమునకుగూడ ప్రతికూలురెవరైన యుందురా యనిన దేశము విశాలముగుటచేతను, ప్రజలలో అభిప్రాయభేదములుండక మానకుండుటచేతను, పరస్పరసానుభూతి పరస్పర ప్రీతి లేనివారు కొందరైనను యుండుట సహజముగుటచేతను పది పదేసుమంద్రైనను విరుద్ధప్రచారము చేయువారుందురు. అదేవిధముగా స్థానికపత్రికలలో "ఈక్రింది సంతకముల వారు" (వారెవరో సంతకములుమాత్రములేవు) ఈనిర్బంధోచిత విద్యవలనము ష్పూకలుగునని ప్రచారము చేయుచున్నారు. విద్య హెచ్చైన, పనిపాటలులేనివారి సంఖ్య హెచ్చగుననియు, ద్రవ్యము హెచ్చుఖర్చులగుననియు, అశాంతి హెచ్చగుననియు, పల్లెలవారు విద్యనేర్చి తమ వృత్తుల నిరసింతురనియు వింత ప్రచారము మొదలైనది. ఈ విద్యావంతులగు "క్రింది సంతకములవారు" తమ పేరుల నేల ప్రకటించుకొన నొల్లరో? వారికి వెలుతురు సరిపడనట్లున్నది! పాపము!! ప్రపంచమంతటను నాగరిత పొందినవని పేరుపొందిన స్వతంత్ర దేశములందెల్ల నిర్బంధోచితవిద్య ప్రవేశ పెట్టినప్పుడు వారికీ సలహాలిచ్చువారు లేకపోయిరి. అయినను, ఆదేశములు చెడుటకు మారుగా వృద్ధిపొందెను. ప్రైమరీవిద్య చదివినవారికి సర్కారు నౌకరీలు దొరకవు. ఈవిద్య ఆ పనికి చాలదుకూడ. విద్య వచ్చినవారు వ్యవసాయాదుల వదలుదురనిన అది విద్యాలోపమా, లేక చదువువారిలోపమా, లేక విద్యాపద్ధతిలోపమా ఆలోచించిన, ఇట్టి చొప్పదంటుసవాళ్లు బయలు దేరనేరవు.

సుమారు పదేండ్లకు ముందు అంజుమనెతరఖ్ఖీ (హైద్రాబాదు) అధ్యక్షులై, యిప్పుడు ప్రభుత్వ ప్రకటనశాఖాధ్యక్షులైన మిర్జా అలీయార్ ఖానుగారు తమ సంఘప్రచురణముగు "నిర్బంధ ప్రారంభ విద్య" యను గ్రంథమునకు ఉపోద్ఘాతము వ్రాయుచు సెలవిచ్చిన వాక్యముతే [illegible] మహానా మితులగు [illegible] పాటు: "విద్య అభివృద్ధికి ముఖ్యమార్గమని ఇంకనుగుర్తించని కొన్ని గుంపులు కలవు. 'మత' కారణములచేత మేము ప్రైమరీవిద్య నిప్పించుట నాక్షేపింతుమని ఒకటిరెండు ధ్వనులు అప్పుడప్పుడు వినబడుచున్నవి. కాని ఇది ౨౦ వళతా బ్దము. ఆక్షేపకులసంఖ్య లెక్క జమాలేనిది. ప్రభుత్వమువారి ప్రణాళిక పూర్తి ఆయిన తర్వాత అందరిసమ్మతిబడయునని మాకునమ్మకము. మేము అధికసంఖ్యాకుల పక్షమున చెప్పుచున్నాము." కావున ఈచిత్తుశాసనము శాసనసభలో ప్రవేశ పెట్టబడినతర్వాత కూడ కొందరు వ్యక్తులు ప్రతిఘటించి అదేపనిగా తిరిగి సంతకములు సమకూర్చికొని కొన్ని పత్రికల నాశ్రయించి ప్రచారము చేసిరేని, అది మాకాశ్చర్యము కలిగించనేరదు.

సత్యమునకు ప్రచార మవసరములేదు. సత్యము ప్రతికూల ప్రచారముచే అంతరించదు. ఏదేశమందుగాని, ఏకాలమందుగాని, ఏకారణముల చేతగాని విద్యనుచెప్పించరాదని యేసంఘముకూడ చెప్పలేదు. విద్యరానివారెవరైన (అడవిమనుష్యులు, మూర్ఖులు, అనాగరికులు) మాకు విద్యవద్దనిన అందర్థము కలదు. తెలియనివారిని క్షమించవచ్చును. విద్యనేర్చినవారు దరఖాస్తులు బాగుగా వ్రాసి, వాటిపై సంతకములు బాగుగాచేసి, వితండవాదము లేవదీసి పత్రికలకు వ్రాసినచో వారి నేమనవలెను?

మనరాష్ట్రమునకు నిర్బంధోచిత విద్యయెట్లుండవలెను, ఎచ్చటెచ్చటయుండవలెను--అనువిషయములు చర్చించుటకిది అదనుకాదు. ఇప్పుడు చిత్తు శాసనము ప్రవేశపెట్టుటకు ప్రభుత్వమువారనుమతి యియ్యవలసినదా లేదా అను సంశము చర్చనీయము. ప్రభుత్వమువారు విద్యావ్యాపకము చేయవలెనను దీక్షగలవారేయని వారు ప్రతిసంవత్సరము ౧ కోటి రూపాయీలు వ్యయము చేయుటవలననే విశదమయ్యెడి. ఇంతేగాదు. ప్రభుత్వమువారి కిట్టి విద్య తమ ప్రజలకియ్యవలెననుట కీక్రింది కొన్ని నిదర్శనములు చూపింతుము:

(౧) ౧౦ ఏండ్ల క్రిందట హైద్రాబాదు ప్రభుత్వ విద్యామహాసభ జరిగినప్పుడు విద్యాశాఖా కార్యదర్శిగారు బహిరంగసభలో నిర్బంధ ప్రారంభవిద్యా తీర్మానము ప్రవేశపెట్టినఖాంగీకారము పొందిరని మాల్వీ మిర్జా అలీయార్ ఖానుగారు తమ "నిర్బంధ ప్రారంభవిద్య" అను గ్రంథములో వ్రాసినారు.

(౨) డివిజనల్ ఇన్స్పెక్టరులగు అలీఅక్బరుగారిని మైసూరు సంస్థానములోని నిర్బంధోచితవిద్యాపద్ధతిని చూచి వచ్చుటకై మన ప్రభుత్వమువారు పంపియుండిరి. వారు అచ్చటినుండి వచ్చి ఒక విద్యాప్రణాళిక (Scheme) ను హైద్రాబాదు నగరములోనిము నిసిపల్ హద్దులలో ప్రవేశ పెట్టుటకై ప్రభుత్వమువారికి [illegible] నిరసిమాల్వీ మిర్జా అలీయార్ ఖానుగారు పై గ్రంథమందే వ్రాసినారు

(౩) "As regards the principle it has already been accepted by government" (నిర్బంధోచిత విద్యయొక్క ఉసూలును ప్రభుత్వమువారిదివరకే అంగీకరించి యున్నారు (మిర్జా అలీయార్ ఖానుగారి వాక్యము)

(౪) ప్రజాపక్ష విద్యా మహాసభవారు రెండుమారులు ఈవిషయక తీర్మానముగావించి ప్రభుత్వమువారి కంపిరి. ప్రభుత్వమువారి తీర్మానముల నంగీకరింపము అని ప్రకటించలేదు.

(౫) ఆంధ్రమహాసభవారు [తెలంగాణా] మాటిమాటికి నిర్బంధ ప్రారంభ విద్యా తీర్మానమును గావించి ప్రభుత్వమువారి కంపినారు. ప్రభుత్వము వారు ప్రతికూలముగా జవాబియ్యలేదు.

(౬) ఇతరరాష్ట్రీయ సభలలో పలుమారిట్టి తీర్మానము గావించి ప్రభుత్వమువారికంపుకొనబడెను. అప్పుడును ప్రభుత్వమువారు ప్రతిఘటింపలేదు.

అయితే యీ నిర్బంధమువలన లాభమా, ప్రజలు నిర్బంధమునకు సిద్ధమా అని విపరీతాక్షేపకులందురు. ప్రజలు సిద్ధపడినారనియే పైన సూచించినసభల తీర్మానాలు చెప్పుచున్నవి. మరియు అంజుమనె తరఖ్ఖీవారును తమ రిపోర్టులో (పుట ౧౧) నిట్లువ్రాసినారు.

"It has generally been put forward from every platform" ఈనిర్బంధవిద్యా తీర్మానము ప్రతి సభా రంగమునుండి ప్రతిపాదింపబడి అంగీకరింప బడినది. "The fact that the vast majority favours the adoption of such a measure is only too well known" అసంఖ్యాకులైన ప్రజాబాహుళ్య మీపద్ధతి కనుకూలమనుట సుప్రసిద్ధము.

ఇక దీనివలన లాభనూయను విమయమున కొకేజవాబు. "ఇంగ్లాండులో క్రీ.శ. ౧౮౬౬లో నొక రాయల్ కమిషను ఈవిషయమును విచారించుట కేర్పాటయ్యెను. తల్లిదండ్రులు తమపిల్లలకు విద్యచెప్పించుటకు నైతికముగా భాధ్యులని జ్ఞాపకముచేయుటకు నిర్బంధపద్ధతియే ఏకైకపద్ధతి అని వారభిప్రాయమిచ్చిరి." అని మన అంజుమనువారి గ్రంథములో నుదహరింపబడినది. (పు. ౨౨)

అయితే ఇప్పుడేమంత తొందరఅని యొక ఆక్షేపణ మెవరైన చేయవచ్చును. మనమింతవరకు తొందరపడనిదే గొప్ప తప్పని జవాబియ్యవలెను. అంజుమనువారు ౧౦ ఏండ్లక్రిందటనే తమ గ్రంథమువలన దేశీయులను ప్రచండముగా నుద్బోధించిరి. ప్రభుత్వమువారును ప్రజలును దీనిమీద ఒకరినిమించి ఒకరు మంచియుత్సాహముచూపిరి. కాని యింతవరకు శాసనముకాకుండుటవలన మనము చాలనుక యున్నాము. ఇతర దేశీయు. కొన్ని విషయములలో మన [illegible] యుండిన మనకు గౌరవ[illegible] లాభకారి కాదుకదా, పైగా [illegible] నష్టకారి ఆర్థికము గాకూడ [illegible] ప్రాబల్యమున దేశమునకు నష్టము [illegible] గుచున్నది. ౨౦ ఏండ్లనాడు రష్యాలో నూటికి ౧౩గురే చదువనేర్చినవారు. ఇప్పుడు నూటికి ౯౬ గురు. ఇదెట్లు సంభవమయ్యెను?

దేవుడు బైబిలులో చెప్పినట్లు "వెలుతురు ఉత్పత్తి యగుగాక" అనిన వెంటనే జ్యోతికలిగెనట. లెనిన్ గారు "రష్యాలో విద్యవెలయుగాత" అనిన పదేండ్ల లోపలనే అపూర్వదేశ పరివర్తనమయ్యెను.

ఇంతదూరము చెప్పినదెందుకన, మన దయామయులగు ప్రభుత్వమువారు ఈ ఉత్తమశాసనమునకు సెలవొసగి ప్రజల నానందింపజేయుదురుగాక యని సూచించుటకే.

ఓరుగల్లు శిలోద్ధరణము

టాస్కరుగారిపుణ్యాన రెండేండ్లక్రిందట ఓరుగల్లుకోటలోని చతుర్ద్వారములమధ్య పూడినభాగములను త్రవ్వించినారు. పురాతత్వశాఖవారి పక్షమున నొక మహమ్మదీయాధికారి అచ్చట స్వయముగానుండి యీపనిచేయించినారని ఇటీవలవింటిమి. మహమ్మదీయాధికారిపేరు తెలియదయ్యెను. ఇట్లనుటచేత అతనిశ్రద్ధకు చాలఆనందమైనది. అతడు ఎదుటనుండి త్రవ్వువారు లోపల శిల్పశకలముల కేమిన్ని హానిలేకుండ ఉన్న దివున్నట్లు బయటయుంచినారు. ఇంతకుపూర్వము కొ నాలుగుమయూరద్వారముల మధ్యకాకతీయుల రాజభవనములుండెవనిఅందరను కొనుచుండిరి. ఇప్పుడు బయటపడినభాగములను చూడగా ఈనాలుగుద్వారములును క్రీడాభిరామాదులలో వర్ణింపబడిన స్వయంభూ దేవాలయద్వారములని నిశ్చయమయ్యెడి. ఈపూడికలోని సుందరశిల్పములిన్ని యున్నవని పిరునుకొనలేదు. ఆశిల్పశకలములజూచిన ఆశ్చర్యము దుఃఖముచూచువారికికలుగకమానదు. ఇదేవిధముగా కోటలోని భాగమంతయు చేయించిన చాల బాగుండెడిది. కాని ద్రవ్యాభావముచేత అర్ధశాఖవారు పనిచాలించినారని [illegible] గములో సేద్యము [illegible] ఈచేలలో నిప్పటికి [illegible] గ్రహములు బయలుపడుచు [illegible] దురు. సీతాపతి [illegible] లో కొన్ని క్రొత్త విగ్రహ[illegible] [illegible]

ఉద్యోగవిషయములు

మద్దం తాలూకాదార్ల నియామకము

ప్రస్తుతము దువ్వంతాలూకాదారుగార్ల పదవులలో అయిదు ఖాళీలువున్నందున ఈదిగువ తాత్కాలిక దువ్వంతాలుక్దారుగార్లను స్థిరపరచిరి.

౧. గుల్బర్గామాబాదుదద్దారున్న తాత్కాలిక దువ్వంతాలుక్దారున్న అగు మౌల్వీ మహమ్మదు సర్దారోద్దీన్ ఖాన్ గారు, ౨ ఎల్లగొండ తాత్కాలిక దువ్వంతాలుక్దారుగారు, ౩. మోమినాబాదు తాత్కాలిక దువ్వం తాలుక్దారుగారు, ౪. బాగాయతు జిల్లా మదద్గారు, తాత్కాలిక రెండవతాలుక్దారుఅగు మౌల్వీసయ్యదలీఅహమదుగారిని. ౫. జగత్యాల తాత్కాలిక దువ్వంతాలూక్దారుఅగు మౌల్వీ సయ్యదు ఘాయఖుహుసేన్ గారిని.

జేరూనుబ్దా ప్రభుత్వ వైద్యశాల అసిస్టెంటుసర్జనుఅగు డా॥ గులాంఅహమదుగారు ఉన్నతవిద్య శిక్షణముపొందుటకు మూడుసంవత్సరముల సెలవుకోరినందున ౧౩౪౫ ఫ. ధైర్ ౨ వ తేదినుండి మూడుసంవత్సరముల వరకు వైద్యశాఖవారు అనుమతించిరి.

డాక్టరు బి.ఎస్. వెంకటవర్ధను ఎల్.బి.హెచు గారు విద్యాశిక్షణముపొందుటకు మద్రాసు కువెళ్లుటకై ప్రభుత్వమువారు అనుమతి యొసంగిరి.

జనపరిగణశాఖ పునరుద్ధరణలో నొక నూతన నాయబు నాజం పదవి రు ౬౦౦నుండి ౭౦౦ లవరకు రు ౧౦౦లు అలవెన్సుతో వేతనముగలది ఏర్పరచినందున, జనపరిగణశాఖ అవ్వల్ మదద్గారు నాజంఅగు మౌల్వీఅబూమహమ్మదుగారిని నియమించిరి. వీరి స్థానములో మదద్గారుఅగు మిస్టరుఅర్ ఖామస్ గారిని ఏర్పరచిరి.

నవాబు ఫఖురునవాజ్ జంగు బహద్దరుగారి జాగీరుగ్రామమగు మలేపల్లి తాత్కాలిక ప్రధాన న్యాయాధికారి (మున్సిఫు)అగు, మౌల్వీ ముసాఅదతుఅలి, ఎం.ఏ.ఎల్ఎల్..బి.గారిని తాలూకాపై శాశ్వితపరచిరి.

నాబు దోస్తుమహమ్మదుఖానుగారి జాగీరు ఖునుగు లీమార్తి అను గ్రామప్రధాన న్యాయాధికారిగారికి భూమ్యాదాయశాఖకు సంబంధించిన అభియోగములను మాత్రమే విచారణ జరుపుటకు అజ్ఞ నొసగబడినది; కాని. వీరు దావా చేయుటకు అర్హులు కారు.

బాగాతుజిల్లా మండలాధికారిగారికి నగరా అంకారశాఖ (ఆరాయిష్‌బల్దా) ప్రారంభదివాని అభియోగములలో సెషన్ న్యాయస్థానమునకు గల హక్కులిచ్చినటుల తెలియుచున్నది.

మిసెస్,ఎస్. క్రిక్‌నుగారిని సుమాబూబియా బాలికలబడిలో రు౩౫౦లనుండి ౫౦౦ల వరకు రు౫౦లు అలవన్సుతోసహ ప్రభువుగారుఫర్మానుద్వారా అనుమతిచేసిరి.

తహశీల్దారుల నియామకములు

ఇటీవల తహశీల్దారుల పదవులలో కొన్ని కారణాలచేతను, కొన్ని ప్రమోషన్లచేతను ఖాళీ అయియుండుటచే దిగువప్రకారము తాత్కాలిక తహశీల్దార్ల ఏర్పాట్లు గావించిరి.

౧. మీరు ఖాదరుఅలీగారు కొలముచేసినందున వీరిస్థానములో సయ్యదు అబ్దుల్ గఫారుగారు, ౨.మీరుగాలిబుఅలీగారు కొలముచేసినందున వీరికిబదులు పగిడిశేరుమాధవరావుగారు[బిన్నూరుతాలూకా] సయ్యదునూరుల్యాల్యాగారు పదవికి స్వస్తిచెప్పినందున వీరికిబదులు మహమ్మదు నిసావుల్లాఖాన్‌గారు [కల్మనూరు తాలూకా] ౪. ఖాజీ ఒదీయుద్దీనుగారు ఇష్టేటు గ్రామమగు కల్యాణికి మారినందున వీరిపదవిపై మహమ్మదు ముస్లొద్దీన్ అన్సారిగారు [అదిలాబాదు తాలూకా]౫. గులాందస్తగీరుగారు తాత్కాలిక రెండవ తాలుక్దారుగా వెళ్లినందున వీరిచోట మీర్జా అషరాఫుల్లాబేగు [మహబూబునగరముతాలూకా]౬. మహమ్మదు జహీర్ జహీరొద్దీనుగారు (కొమారెడ్డితాలూకా) ఈదిగువ తహశీల్దార పదవులలో వారు ఉన్నతపదవులపై తాత్కాలికముగా మార్చబడినందున ఆస్థానములలో దిగువవారిని నియమించిరి.

౧. జహీరొద్దీను అహమదుగారు జాగీరులోకి మారినందున ఆసీఫాబాదు తహశీల్దారు అగు ఖాజా ఫఖురొద్దీన్ గారిని ౨ రషీదొద్దీన్ ఖానుగారు తాత్కాలిక రెండవ తాలుక్దారుగా వెళ్లుటచే గంగావతి తాత్కాలిక తహశీల్దారు అగు బస్వప్ప ఉలూరుగారిని,౩. మీర్జా నసీరు అహమదు బేగుగారు తాత్కాలిక రెండవ తాలుక్దారుగా పోయినందున ఔరంగాబాదు తహశీల్దారు అగు మియ్యా అబ్దుల్ హఫీజుగారిని. ౪. అహమదు అబ్దుల్ ఖాదరుహుసేనిగారు తాత్కాలిక రెండవతాలుక్దారుగా దయచేసినందున మఘాల్ తాలూకా తహశీలుదారు అగు మౌల్వీ సయ్యదు అబ్దుల్ హాదిగారిని ౫. జాన్ రుస్తుంజీగారు దీర్ఘసెలవు తీసుకొనుటచే రాజూరా తహశీల్దారు అగు మౌల్వీ ఇస్మాయిలుమహమ్మదుఖానుగారిని ౬. జమీరొద్దీన్ అహమదు ఖాన్ ఫరుషీగా దీర్ఘకాలముసెలవుపై నేం, చేయుచున్నందున లాతూరు తహశీల్దారుఅగు సీ. శేషగిరిరావుగారిని ౭. సయ్యదు మహమ్మదుగారు తాత్కాలిక రెండవతాలుక్దారుగా వెళ్లుటచే ఆర్. మధుసూధనరావు అవ్వలుతాలుక్దారుగారిని ౮. హైనులాబ్దీన్ ఖాన్ గారు ఉపకారవేతనముపై విరమించుచున్నందున వి. ల్యాంబీటు లింగ్సుగూరు తహశీల్దారుగారిని.

జారు ధరలు

దడువైరామనుగారు

(హైద్రాబాదు ఉస్మానుగంజు)

ధాతనా మసం॥ అధికభాద్రపదబ॥ ౧౨ శనివారము

		పల్లా 1కి రు. అ. ప
బకాళి గోధుమలు		,, ౧౬౫-౧౮౫
గోధుమలు జెలాల్య మొ॥		,, ౧౬౫-౧౪
బియ్యముదొడ్డవి క్రొ॥ మొ॥		,, ౧౨౫-౧౩౫
,, సానకురాంలు క్రొత్తవి		,, ౧౮౫-౧౫
,, సానకరాంలు పాతవి		,, ౧౬-౧౬౫
,, కొశికిచోడీలు		,, ౧౬-౧౪
,, కిష్ణసాంబారులుకొత్తవి		,, ౧౫౫-౧౬
,, రామసాగరాలుకొత్తవి		,, ౧౮-౧౮౧
,, డికా పా॥		,, ౧౮౫-౧౮౫
,, పిరోడీలు		,, ౨౮-౨౯
,, ఆవ ఎర్ సన్నబియ్యం		,, ౩౫-౪౦
,, పెా చూరు బియ్యం		,, ౩౬-౩౫
కందులు	పెద్దవి	,, ౯౫-౯౫
కందిపప్పు	పెద్దది	,, ౧౮౫-౧౫
పచ్చపెసలు		,, ౧౦౫-౧౦౧
పచ్చపెసరపప్పు		,, ౧౫౫-౧౬
నల్లపెసలు		,, ౭-౭౫
మినుములు		,, ౯౧-౯౫
మినప పప్పు		,, ౧౫-౧౫౫
ఉలవలు		,, ౭౧-౭౧౨
జొన్నలు		,, ౧౧-౧౧౧
శిరి సెనగలు		,, ౧౩౫-౧౩
సెనగలు	కొత్తవి	,, ౧౧౫-౧౨
పుప్పు		,, ౧౨౧-౧౨౫
తవుడు		,, ౩౫-౩
పత్తిగింజలు		,, ౬౫-౪౫
అలచందలు		,, ౧౦-౧౦౧
అనుములు		,, ౯౫-౯౧
జలానాలు		,, ౭౫-౯
తెల్లనువ్వులు		,, ౨౨-౨౩
బెల్లము		,, ౧౦౧-౧౦౧
ఎఱ్ఱ చక్కెర		,, ౧౮-౧౫
తెల్ల చక్కెర		,, ౧౨-౧౨౫
వేరుసెనగ గింజలు చిన్నవి		,, ౨౦-౨౧
పసుపు		, ౧౧-౧౨
మిరప కాయలు		.. ౨౬-౧౬
చింతపండు క్రొ॥ మొ॥		.. ౨౦-౨౨
అల్లం	12సేర్లకు మొదలు	౩-౩౫
నెయ్యి	40 సేర్లకు	౮౨-౮౫
వుల్లిగడ్డ	పల్లా1కి	౭-౬
యొల్లిగడ్డ	12 సే॥	౩-౩౧
వేరుసెనగనూనె		౪౧౨-౮౫
చింతపండు పాతది	పల్లా ౧కి	౧౨-౧౬
కుసుములు		౧౧-౧౧౨
గడ్డినువ్వులు		౧౫౫-౧౬౫
తెదలు	పల్లా ౧కి	౬౫-౪౧
లంకలు	,,	౯౨-౯౧
లంక పప్పు	,,	౧౧-౧౧౧
లంకపిండి	,,	౧౨-౧౨౧
ధనియాలు	మ౧కి సే౧౬	౧౫-౧౫౨
మెంతులు మ౦॥		౨౫-౨౫౨
సొంపు	సే॥ ౪౦	౧౦-౧౧
ఆముదాలు	,,	౧౫౫-౧౫
కొర్రలు తెల్లవి	,,	౯—౧౦
కుసుమలు	,,	౯౫-౧౦౧
వోమ	,,	౧౫-౧౫౨
అవాలు	,,	౨౧౨-౨౫
వెండి	౧౦౦ తు॥	౫౫-౫౪౫
బంగారము	మ౧క	౪౧-౪౧౫
సవరను	,,	౨౬-౭౨

పూనా శివాజీ సైనిక పాఠశాలా విద్యార్థుల దక్షిణహిందూస్థాన పర్యటనము

పూనా శివాజీ సైనిక పాఠశాల విద్యార్థులు ౧౯౩౬ అక్టోబరు మాసములో మోటారుద్వారా దక్షిణహిందూస్థాన యాత్ర చేయనున్నారనియు, అక్టోబరు ౧౯వ తేది హైద్రాబాదునకు వచ్చి మూడులోజులవరకు క్యాంపువేసి క్రికెట్టు, హాకీ, టెన్నిసు, గుల్ఫ్ మరియు బాక్సింగు ఆటలు ప్రదర్శింతురనియు ఇచ్చటినుండి మద్రాసు, పాండుచ్చేరి, తిరువాన్కూరు మరియు మైసూరు మొదలగుచోట్లకు వెళ్లెదరనియు, నవంబరు మొదటివారములో తిరిగి పూనా చేరుకుందురనియు తెలియుచున్నది.

రాకపోకలు

నఖీసాహెబా బి.ఏ. ఉన్నతవిద్య నభ్యసించుటకై ౧౯౩౬ నవంబరు ౯వ తేది హైద్రాబాదునుండి బయలుదేరి బొంబాయిమీదుగా ఇంగ్లండుకు వెళ్లగలరు.

కావ్యకంఠులస్మారకము

ఖడ్గపురములో కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు కొన్నిమాసములు తపస్యము చేసి దేహము చాలించిరి. వారిశిష్యుల చేతను అభిమానుల చేతను కట్టబడిన సింపూరా ఆశ్రమములో సేవారు తపస్సు చేసియుండిరి. ఆయాశ్రమమును శాశ్వతముగా పూజాస్థలముగా కావ్యకంఠుల స్మారకముగా ప్రత్యేకించి యుంచుటకు ఖడ్గపురము వైదిక సంఘమువారు మొన్న సభచేసి నిశ్చయించినారు.

కర్ణాటకులకు మహారాష్ట్ర లిపి నిర్బంధము

కర్ణాటకుల విషాదము

గుల్బర్గాజిల్లాలోను, బీదరుజిల్లాలోను సర్కారు కార్యాలయములకు పంపు పత్రములను మరాఠీలిపిలో వ్రాయవలెననియు, మోడీలిపిలో వ్రాయరాదనియు ఒక గష్తీ ఉత్తరువు చేయుచున్నది. మోడిలిపి చాలకాలమునుంచి వాడుకలో నుంటున్నది. కొంతకాలముక్రింద కర్ణాటకప్రాంతములో చేరినట్టిదైన గుల్బర్గాజిల్లాలోని గ్రామములలో కన్నడమును అధికారభాషగా వాడవలెనని గష్తీ చేయబడియుండెను. ఇపుడు మహారాష్ట్రలిపి వాడుక చేయుటకు ఆరు నెలలగడువు ఇవ్వబడినది. ఈఆజ్ఞ గుల్బర్గా ప్రాంతపు కర్ణాటకులలో చాల ఆశ్చర్యమును, మనస్సులలో ఆందోళనమును కలిగించినది.

ప్రకటన

రా॥ బహద్దురు స్పెషల్ ఆఫీసరు, సర్ఫెఖాసుముబారక్ గారి ఆజ్ఞప్రకారము.

దీనినుండి సర్వజనులకు తెలియపరచుటయేమనగా, మొహతెమింబాజారాతు సర్ఫెఖాసుముబారకు దప్తరము యొక్క యాజమాన్యమున ఈదిగువకనపరచిన తేదీలలో వేలము (హా॥రాజు) రాజబహద్దురు స్పెషల్ ఆఫీసరుగారి సముఖమున సర్దారుబంగళాలో జరుగును. పూర్తి వివరములు, ధరలు మొదలగు విషయములు వేలముజరుగు తేదులలోగాగాని, వేలము జరుగు సమయముసగాని, తెలుసుకొనవచ్చును. ధర్వాతు, జమానతు, మరియు అడ్వాన్సు పద్ధతి ప్రకారము ఇవ్వవలసియుండును. హా॥రాజు జల్సాలో పాల్గొనువారు తమవెంట సదాఖతునామా మొతెబరివుండవలసియుండును.

ఆబాన్ ౯ వ తేది సోమవారం 3 గంటలకు

౧ మూసానదిలో యిసుక తాహూదు పాతపుల్ నుండి కొత్తపుల్ వరకు.

౨ రాజారావురంభ కిటికీనుండి చాదరుఘాటు ఆనకట్టవరకు మూసానదిలో యిసుక తాహూదు.

3 డిల్లిదరువాజానుండి పాతవారధివరకు మూసానదిలోని చేపలుపట్టుటకు ఒకసం॥ తాహూదు.

౪ (౭) యేడుబిగాలభూమి వ్యవసాయముకొరకై మూసానదిలో తూర్పువైపు చింతలతోపువద్ద ఒకసం॥ తాహూదు.

౧౧ ఆబాన్ ౧౩౪౫ ఫసలీ బుధవారం ౧౧ గంటలకు

హైదరాబాదు సంస్థాన మహారాష్ట్రసంఘముపై నిషేధము

విద్యాశాఖవారి ఆజ్ఞ

పోలీసువారి సూచనపై ము. ము. వ. నిజాం ప్రభుత్వ విద్యాశాఖాధ్యక్షులవారు ఔరంగాబాదుప్రాంతపు విద్యాశాఖాధికారిగారికి ఒక ఆజ్ఞాపత్రమును పంపినారు. తన అధికారములో నుండు బళ్లన్నిటిలోను విద్యార్థులను, ఉపాధ్యాయులను హైద్రాబాదు సంస్థా మహారాష్ట్ర సంఘముతో ఎట్టిసంబంధమును కలిగియుండరాదని ఆజ్ఞాపించబడినది. ఈ ఉత్తరువును అతిక్రమించువారిపై తీవ్రమగుచర్య గైకొనబడునని బెదరింపుచేయబడినది. అసంఘముయొక్క కార్యదర్శియగు కె. వాగ్మేర్ గారు ఈఉత్తరువును తీసివేయించవలసినదని విద్యాశాఖాధ్యక్షునికి విజ్ఞప్తి పంపుకొనినారు.

౧ తాహూదు తైబజారీ ప్రతిరోజున్ను - వారమురోజులది. దిలావరుగంజి రాజుదారుఖానా - పుష్పరబండ వగైరా పట్టి చేపలదుకాణములు వగైరా సంవత్సరానికి.

మొగలుపూరలో హాజరతు ఖాజా గరీబున్నవాజుపురసులో పూలదుకాణముల తాహూదు.

౧౨ ఆబాన్ ౧౩౪౫ ఫసలీ శనివారం పగలు ౧ గంటకు

౧ తైబజారుతాహూదు పట్నంలో పలవెలుపల పాతపుల్ కంపౌండులో

౨ పాతవారధివద్ద అమీరుఖానా యిలాకా ౧౧ ఖానాలవరకు యిసుకయుటకు తాహూదు.

౨౧ ఆబాన్ శనివారము ౧౪ తైబజారుతాహూదు

ఆంధ్రరాష్ట్రవిశేషములు

(స్వకీయవిలేఖరి)

మన ఆక్టింగ్ గవర్నరు H E సర్ కూర్మా వెంకటరెడ్డి నాయుడు గారు ఆంధ్రజిల్లాలలో యీమధ్య పర్యటనముగావించిరి. కృష్ణాజిల్లాలో పులిగడ్డవద్ద క్రొత్తగానిర్మింపబడిన అక్విడక్టు [ఆడుగునకృష్ణయేరుపైన కృష్ణకాల్వపారుకట్టడము]ను తెరచిరి. దీనివలన ౪౦ వేలయకరాల క్రొత్తసాగు మాగాణిక్రింద రాగలదు.

సర్ కూర్మాగారు విశాఖపట్టణం (వాల్తేరు పేట)లో ఆంధ్ర విశ్వవిద్యాలయస్నాతకసభకధ్యక్షత వహించిరి. విద్యాశాఖామంత్రి కుమారస్వామిరెడ్డి (తిరునల్వేలినివాసి) ఉపన్యాసకులుగనుండిరి. క. రామలింగారెడ్డిగారు ఉపాధ్యక్షులుకదా! ఈరెడ్డిత్రయము (సర్ కూర్మాగారు తెలంగాలు) ఆంధ్రులగుట విశేషమని అందరు సంతసించిరి. కుమారస్వామిరెడ్డిగారు తానువ తిరునెల్వేలివాడైననూ ఆంధ్రుడనని గర్వించుచున్నాననియు, ఆంధ్రభాషను కళాశాలతరగతులలో నేర్పుట ప్రారంభించి ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు కీర్తి తెచ్చెదరుగాకయని చెప్పిరి. కాని సెనేటు [శిష్ట] సభలో ఆంధ్రభాషాతీర్మాన మోడిపోవుట ఆంధ్రులకు సిగ్గుచాటుఅని దేశమంతా తలచుచున్నారు.

సర్ కూర్మాగారు ధారాళముగా మాట్లాడుచు తానుతన మాతృభూమియగు ఆంధ్రదేశములో సన్మానములుబొందుటయు శిష్టసభాధిపత్యము వహించుట తనభాగ్యమనిరి. రాయలసీమజిల్లాలు విశ్వవిద్యాలయావరణలోనికి తీసికొనివచ్చుట తమకభిమతమెననిరి.

× × ×

ఆంధ్రాగవర్నరుగారు బెజవాడవచ్చినపుడు అపురపాలకసంఘమువారు సమర్పించిన సన్మానపత్రములో ప్రత్యేకాంధ్రరాష్ట్రముకావలెననికోరిరి. దానికి సమాధానమిచ్చుచు యీవిషయమై ఆంధ్రులకు ఏకీభావములేదనియు ద త్తమండలములు ఆంధ్ర విశ్వవిద్యాలయావరణ చేర్చినతర్వాత యోచింపవచ్చుననిరి.

× × +

(గరాష్ట్ర) జిల్లాలలో కాంగ్రెసువారు నసభ ఎన్నికలకై తీవ్రప్రయత్నములు గావించుచున్నారు. శ్రీ కా. నాగేశ్వరరావు, బులుసు సాంబమూర్తిగార్లు రాజధాని పార్లమెంటరీబోర్డు అధ్యక్షకార్యదర్శులగుటచేత రాజధాని (౨౬ జిల్లాల) నాయకత్వము ఆంధ్రులకు కాంగ్రెసు వ్యవహారములలో ప్రథమపర్యాయము సిద్ధించినదని చెప్పవచ్చును.

× × +

శ్రీ బొబ్బిలిరాజాగారు ఆంగ్లదేశయాత్రనుండి తిరిగివచ్చి మద్రాసుప్రభుత్వ ప్రధానమంత్రిత్వమును స్వీకరించిరి. తమ జస్టీసుపార్టీ రాబోవుఎన్నికలలో ప్రతి నియోజకవర్గములోను అభ్యర్థులను పెట్టి విజయముపొందగలనని గర్జించుచున్నాడు. కుమారస్వామి రెడ్డిగారు రాజమండ్రిలో యుపన్యసించుచు ఆంధ్రరాష్ట్ర నిర్మాణముకార్యరూపము దాల్చనందులకు సంతసించిరి. ప్రత్యేకాంధ్రరాష్ట్ర మేర్పడినచో దక్షిణాదిలోనుండు ముప్పదిలక్షల ఆంధ్రులగతి ఏమగునని యడిగిరి. కాని బ్రిటిషుప్రభుత్వమేర్పడినప్పటి (ఒకటిన్నరశతాబ్దము) నుండి ఆంధ్రరాష్ట్రజిల్లాలు మద్రాసురాజధానిలో ఏకముగకలసియున్న [సాధు వరదరాజంపంతులుమరికొందరుతప్ప] దక్షిణాంధ్రుల బాహాభిప్రాయనిగురించి ఆలోచించినవారే కనబడరు. జస్టీసుపార్టీవారు ఆంధ్రరాష్ట్రసమస్యకు వ్యతిరేకులనుభావమే రెడ్డిగారివచనములలో ద్యోతకమగుచున్నది. ఎట్లైననూ తానాంధ్రుడనని సగర్వముతో బలుకుచు ఆంధ్రభాష యభివృద్ధినిగురించి జిజ్ఞాసపడుటమాత్రము ప్రశంసింపదగినదే.

పిఠాపురం మహారాజావారు తమ పీపిల్సు పార్టీకి అన్ని జిల్లాలలోను శాఖల నేర్పాటు చేయుచున్నారు. ఈనెలాఖరు అసలు గవర్నరు ఎర్స్కిన్ ప్రభువు మద్రాసువచ్చును. ఆయన వచ్చేవరకు పిఠాపురం— బొబ్బిలిమధ్య రాజీసూచనలు కనబడుటలేదు. ఈమధ్య శాసనసభలో రామలింగారెడ్డిగారు ఒకజస్టీసు సభ్యునకు ప్రత్యుత్తరమిచ్చుచు, జస్టీసుపార్టీయొక్క భావిస్థితి [Existence] నిగురించి అనుమానించుచున్నామనిరి.

+ × ×

ఇచటి ఆంధ్రమహాసభా కార్యక్రమము చాల మందముగ నున్నది. ఎవ్వరితో డ్పాటులేదు. నిరుత్సాహమెక్కువగానున్నది అయిననూ కార్యదర్శిగారు సర్వప్రయత్నములు చేయుచునేయున్నారు, మధ్యరాష్ట్రముల ఆక్టింగుగవర్నరు ఆంధ్రుడు. ఈ. రాఘవేంద్రరావుగారికి చాందా [సి. పి.] లో సన్మానమిచ్చుటకును తత్సభాపతిగా శ్రీ భవానీశంకరరు నియోగి [ఆంధ్ర న్యాయమూర్తి — నాగపురం] గారిని పిలుచుటనుగురించి ఆంధ్రమగోని కార్యదర్శి సుప్రసిద్ధ శ్రీరామన్నసింహాంపంతులుగారు ఆలోచనలుచేయుచున్నారు. ఇదెంతవరకు సాగునో చెప్పలేముకాని జరిగినచో దివ్యముగనుండును. వారి సన్మానములో చాందాజిల్లా శిరివంచ తాలూకాను తూర్పుగోదావరి జిల్లాలో చేర్చుమనికోరుట సమయస్ఫూర్తిగ నుండగలదు. రెండుసంవత్సరములక్రితము సర్ కూర్మాగారు ఆంధ్రమహాసభతరఫున గంజాంజిల్లా సరిహద్దువిషయమై పోరాడుటకు ఇంగ్లండుకెడలిరి. ఆసందర్భములో సర్. కూర్మాగారు ఉదకమండలములో బొబ్బిలి రాజాగారి దర్శనార్థము వెడలగా రాజాగారు దర్శనమున కవకాశమిచ్చియుండలేదని పత్రికలలో [ప్రజామిత్ర?] ప్రచురింపబడెను. నేడు సర్. కూర్మాగారు గవర్నరగుట వారిక్రింద బొబ్బిలి దొరవారు పనిచేయవలసివచ్చుట తటస్థించినది. రాజకీయ విచిత్రము లీవిధముగనుండును.

మొసలిగా మారినసాధువు

చూడగావినగా ఇదచాల విచిత్రమైనవార్త. అమృతబజారు పత్రికలోనిట్లు వ్రాయబడినది. "బేలూగుమాటవద్ద త్రివేణీనదిలో ఒకవిచిత్రమగు మొసలినిచూచుటకై వేలకొలదిజనులు గుంపగుచున్నారు.

ఈమొసలి నిజముగా ఒకమనిషిగా నుండెనని స్వకీయవిలేఖరి వ్రాయుచున్నాడు. అమననిపేరు హీరాలాలు. నివాసగ్రామము పాటీరాం. వాడు కొంతకాలముక్రిందట గ్రామము వదలి సాధువైపోయెను. మరల తనగ్రామము వచ్చి తాను బైరాగులలోచేరి గొప్పవిద్యనేర్చుకొని వచ్చినాననిచెప్పెను. తనవద్ద కొందువిదాలమంత్రజలము కలదనిచూపించెను. ఒకపాత్రలోనిజలముతీసి పైజల్లిన మొసలియగుదుననియు ఇంకొకదానిలోనిది చల్లినమరల మనిషిని అగుదుననియు చెప్పెను. ఆదేవిధముగాజనులు మొదటిపాత్రనీరుచల్లగా మొసలిఅయ్యెను. అవివాదజనులు భయపడి పారిపోయిరి. రెండవ మంత్రజలముచల్ల దిక్కులేకపోగా ఆమొసలి నీటిలోచేరినది. ఈమొసలి అపూర్వముగానున్నది. చాలపెద్దది. రంగు విచిత్రమైనరంగు. కొందరుదాన్ని చంపచూచుచున్నారు. కాని వానిబంధువులు బైరాగులచే ఏమైనమంత్రము చేయింతమని చేయుచున్నాను. ఆమొసలిని హీరాలాల్ అని పిలిచినవెంటనే నీటిపైకి మొసలిలేచి ధ్వనిచేయును.

...ITY & SO... ...DITHASRA... ...DERALAD

సహకారశాఖ నివేదిక

మొదటిపేజి తరువాయి

మెదకు, నల్లగొండ, హింగోలి, పర్భణి, కేంద్రముల బ్యాంకులు మరియు బలహీనములగు చుండెను. జరిగిన అనేకసంవత్సరములనుండి ఈకేంద్రములలోని బ్యాంకులకు గొప్పగొప్ప మొత్తములు వసూలుకాక పడియుండినను మా లుశాఖాధికారులు ఋణపరిష్కారముల చేయు విషయమున తోడ్పడియుండకుండుటయే దీనికి కారణమని చెప్పబడినది. గ్రామసంఘముల భా గిమును గొంతవరకు వదలచి సెంట్రల్ బ్యాంకు లు నివేదికసంవత్సరములో అప్పిచ్చుటను వడ్డీవేటు నునూటికి రూ ౧౦ల లెక్కనుండి రూ ౯-౮-౦లకు తగ్గించినవి. బీదరు, నాందేడు, కరీంనగరములలోకూడ సెంట్రల్ బ్యాంకులస్థితి వసూలు కావలసినబాకీలు వసూలుకాక చెడియుండెను. ఈజిల్లాలలో అతివృష్టి గ్రామజనులస్థితిని చెడగొట్టుటయే ఇందుకు కారణము.

వ్యవసాయ పరపతిసంఘములు

ఈసంఘములు సంవత్సరాంతమున మొత్తము ౨,౨౬౭ ఉండెను. వీటిలో సరాసరిన ఒకొక్కదానిలో సభ్యులసంఖ్య ౨౦౦ ఉండెను. ఈసంఘములు సంవత్సరాంతమున సెంట్రల్ బ్యాంకులకు రూ ౪౬,౭౧౧౪౧ల అసలున్ను రూ ౧౦,౬౭,౬౧ల వడ్డీయున్ను బాకీపడియుండెను. పూర్వపు సంవత్సరములో రూ ౪౯,౨౧౪,౬౦ల అసలున్ను, రూ౧౦,౧౩,౮౦౦ల వడ్డీయున్ను బాకీపడియుండెను.

ఇక ఈసంఘములకు సంవత్సరాంతమున సభ్యులనుండి రావలసినబాకీలుపోయిన సంవత్సరముకంటె తక్కువయే; అసలు రూ ౬౧౩౦౭౨౪ లును వడ్డీ రూ ౨౯౪౪౦౩౬ లును మాత్రమే. పూర్వ సంవత్సరము అంతములో అసలు ౬౪౦౩౪౬౪ లును వడ్డీ రూ ౯౨౪౧౭౨౪ లును వసూలు కావలసియుండెను. ఇది మొత్తముమీద సంఘములస్థితి. కొని కొన్ని ప్రత్యేకములైన బ్యాంకులస్థితి పూర్వ సంవత్సరములోకంటె హీనముగ నుండెను. బ్యాంకులకు చెల్లించవలసిన మొత్తములను సరిగా చెల్లించలేని స్థితినిబట్టి చూచినచో, సంగారెడ్డి, మెదకు, బీదరు, నాందేడు, నల్లగొండ, మహబూబునగరు, గుల్బర్గా, ఉద్గీరు, ఔరంగాబాదు, పర్భణి, కరీంనగరు. చిన్నూరు బ్యాంకుల క్రిందనుండు సంఘములస్థితి పూర్వసంవత్సరములోకంటె చెడియుండెను. పూర్వ సంవత్సరాంతములో రూ ౨౪౭౪౪౫౦ ల అసలున్ను, రూ ౪౬౪౯౭౪ ల వడ్డీయున్ను, ఈచెప్పబడిన అన్నిబ్యాంకుల క్రిందనుండు సంఘములన్నియు బాకీపడియుండి, నివేదిక వత్సరములో క్రొత్తగాచేసిన రూ ౭౫౦౫౬ ల అసలున్ను, దానిపైఅయిన రూ ౨౫౩౫౬౩ ల వడ్డీయుకలిసి మొత్తము రూ ౨౫౬౯౫౦౬ ల అసలున్ను, రూ ౬౨౭౫౪౨ల వడ్డీయున్ను బాకీ పడినవైయుండెను. అందులో రూ ౭౨౨౨౦ ల అసలున్ను రూ ౧౪౬౦౭౬ ల వడ్డీయు చెల్లించివేయబడగా, నివేదిక సంవత్సరాంతమున రూ ౨౪౯౬౭౬౬ ల అసలున్ను రూ ౫౭౨౪౬౪ల వడ్డీయు బాకీపడి యుండెను.

"క్రొత్తగా బ్యాంకులిచ్చిన ద్రవ్యమునకు లెక్క చూచినచో, ప్రాత సెంట్రల్ బ్యాంకులలో అనేకముల క్రింద పనిచేయుచుండు సంఘములు తమసభ్యులకు ఏమాత్రము ఉపయోగించలేదు అనుమానమును కొదనజాలము. అసలు వాస్తవముగాకూడ ఈసంఘములలో జరుగుచున్నపనియంతయును బ్యాంకులకు బాకీయున్న మొత్తములను సాధ్యమైనంతత్వరలో రాబట్టుకొను ఉద్దేశ్యముతో సంఘములను రద్దుచేయుటయే. ఏలననగా, ప్రాతసంఘములలో అనేకములైనవాటిలో సభ్యులపై ఋణభారము అతి దుర్భరముగానున్నది. వారికీ ఋణములను తీర్చివేయుశక్తి చాలతక్కువ. అందుచేత ఆ సంఘములు ఆసభ్యులకు ఏమిగాని సహాయము చేయుటకే అవకాశము లేకుండ పోయినది. అనేక సందర్భములలో సహకార సంఘములును, సెంట్రల్ బ్యాంకులును వడ్డీ నిలిపివేసి, చెల్లువేయబడుదానినంతటిని అసలుక్రింద నె చెల్లువేయవలసివచ్చినది.

ఋణ పరిష్కారములు

పూర్వసంవత్సరము అపరిమితముగ పెరిగిపోయియుండిన ఋణభారముల పరిష్కారములకై ౨౧౬౪ వచ్చియుండగా ఈసారి ౧౪౪౯ మాత్రమేవచ్చియుండెను. పూర్వ సంవత్సరము ౩౨౬ సంఘములనుండి దరఖాస్తులువచ్చియుండ ఈసారి ౧౧౧ సంఘములనుండి వచ్చియుండెను. పూర్వసంవత్సరము ౧౬౩౪ సందర్భములలో ఋణ పరిష్కారములు చేయబడియుండ ఈసారి ౧౩౧౨ సందర్భములలో చేయబడెను. నిరుడు మొత్తము రూ ౯౧౧౪౯౬ ల ఋణపరిష్కారము చేయబడియుండ ఈసారి రూ ౫౭౫౨౩౭౨ లకు చేయబడెను. సకాలమునకు బాకీలు చెల్లించని సభ్యులనుండి వసూళ్లనిమిత్తము రూ ౨౧౧౨౯౬ లు అయియుండ ఈసారి రూ ౨౦౫౬౫౨లు అయినవి. ఈసంవత్సరము తీసికొన్న చర్య ఫలితముగా సభ్యులపై చర్యతీసికొనవలసివచ్చిన సంఘముల సంఖ్య ౧౨౯౬ నుండి ౧౪౦౬కు హెచ్చినది. అట్లు చర్య ఎందరిపై తీసికొనబడెనో ఆసభ్యుల సంఖ్య ౬౩౪౪ నుండి ౬౧౦౬కు హెచ్చినది. మొత్తము మధ్యస్థులచే చేయబడిన బాకీ పరిష్కారములు ౪౬౧౦ నుండి ౬౦౨౨ కు హెచ్చినవి. ఇక సభ్యులనుండి రాబట్టుకొనవలసిన మొత్తముల సంఖ్య రు౬౧౬౯౬౬౯ నుండి రు౭౩౬౫౪౧ లకు హెచ్చినవి. మొత్తము వసూళ్లు రూ ౫౦౯౬౪౯ నుండి రూ౬౧౫౩౯౧కి హెచ్చినవి.

మధ్యస్థులచే పరిష్కారము చేయబడిన బాకీ మొత్తములనుబట్టిచూచినచో గుల్బర్గా ప్రాంతము తక్కినఅన్నిటికంటె ఎక్కువ ఋణభారము (రూ ౬౫౪౩౯౬) కలిగినది. అవ్వెతరువాత రాయచూరు [రూ ౫౬౭౦౯౯] మెదకు [రూ ౫౫౭౯౨] ఔరంగాబాదు [రూ ౫౨౫౦౦౦] నల్లగొండ [రూ ౪౧౬౯౬౨] వరంగల్లు [రూ ౪౧౦౬౭] రాయచూరు [రూ ౪౧౦౧౫౭] లెక్క పెట్టబడియున్నవి.

సకాలమునకు బాకీలు చెల్లించని సభ్యుల ఆస్తి స్థితి పరిశీలించగా బాకీపరిష్కారము మధ్యస్థులచేచేయబడిన ౬౦౨౨ మంది సభ్యులలో ౬౭౨ మంది బాకీలువారలు భూముల నమ్మిన నేగాని రాబట్టుకొనవీలు లేదని తెలినది. వారలు చెల్లించవలసినబాకీ సుమారు ౯ లక్షలు అవగా మధ్యస్థపరిష్కారముచే నిర్ణయించ బాకీలన్నిటి మొత్తములో నాల్గవవంతు ఆటికిపాలాతీసిన సభ్యులసంఖ్య అన్నిచోట్లకంటె ఔరంగాబాదు జిల్లాలో ఎ... [౨౬౩మంది ౨ ౧/౩ లక్షల బాకీ] ఉ... తరువాత వరుసగా మెదకుజిల్లా, [౧౦౩మంది ... లక్షలు] వరంగల్లు జిల్లా [౬౭మంది సుమారు ౨లక్షలు] లెక్కించదగినవి.

ఇంతవరకును బాకీలవసూళ్లకై భూములమ్మి రూ ౨౪౬౦౯లు రాబట్టుకొనబడినవి. ఇందులో ఈసంఘములు ౬౧ మంది సభ్యులనుండి బాకీలు పూర్తిగా వసూలు చేయబడినవి. తక్కిన ౨౯ మంది ఇప్పటికిని రూ ౨౩౦౧౬లు బాకీఉన్నారు; వారిభూములు ఇంకను వేలమువేయబడలేదు; వీరిలో ౯ మందినుండి బాకీలుపూర్తిగా వసూలుకాగలవు. ఇక ౨౦మంది సభ్యులు సంఘములకున్న బాకీలు సుమారు రూ౧౬౦౦౦ లవరకు రద్దుచేయబడవలసియుండును. "ఈప్రకారముగా కొట్టివేయబడవలసిన ఋణముల మొత్తము నిర్ణయించుటకు ఆధారముగ ఇంతవరకు ఇవ్వబడిన అంకెలుచాలకున్నను, ఈరాష్ట్రము మొత్తముమీద దివాలాతీసిన సభ్యులనుండి వసూలుకాక నిలిచియున్న బాకీ మొత్తములలో మూడవవంతు మొదలుకొని సగముభాగమువరకు కొట్టివేయవలసియుండునని చెప్పవచ్చును.

బాకీలవసూళ్లకై రద్దుచేయబడిన సంఘముల సంఖ్యయు ఈసారి పూర్వసంవత్సరములోకంటె హెచ్చినది. సెంట్రల్ బ్యాంకులకు బాకీపడినవై, కొట్టివేయబడిన సంఘములసంఖ్య౬౭ వ్యవసాయసంఘములు, ౩౩ వ్యవసాయేతర సంఘములనుండి ౭౫ వ్యవసాయ సంఘములు, ౪౭ వ్యవసాయేతర సంఘములకు హెచ్చినవి. "సంఘములను రద్దుచేయుటచే రావలసినబాకీలు రాబట్టుకొను ప్రయత్నము చాల నిరాశయయ్యెను. ఉదాహరణార్థము రాయచూరు సెంట్రల్ బ్యాంకుకు రూ ౯౫౩౭౩లు సభ్యుల వద్దనుండ, అందులో చాల కొద్దిభాగము (రు౧౫౫౪౪)లు మాత్రమె రద్దుచేయబడిన సంఘములనుండి వసూలయ్యెను. ఇట్లే సంగారెడ్డి సెంట్రల్ బ్యాంకు బాకీమా ౪౪౨౬౪లకుగాను రద్దుచేయబడినసంఘములనుండి రూ౯౨౨ లు మాత్రమే వసూలయ్యెను. అనేక సందర్భములలో న్యాయస్థానములు రద్దుచేయుటకు ఆజ్ఞను. భూమినుండి బాకీరాబట్టుకొనిఅమలు పరచుటకుగాను మాలుఅధికారులకుఅప్పగించుచున్నవి. మాములు చాలకాలమునరకు జరుగక నిలిచియుండును, ఇట్టి అలక్ష్యమువలన సెంట్రలు బ్యాంకులకు ప్రతిఏటను సుమారు రూ౩౦౦౦౦ నష్టము వచ్చుచున్నది, ఏలనన సంఘములు రద్దుచేయబడిన నాటినుండి వడ్డీకట్టబడదు."

"పాయిగాలలో సంఘములు మరీచెడినవి. దీనికి ముఖ్యకారణము పాయిగా మాలుఅధికారులు పోయిన ౭ సంవత్సరములుగా పరిష్కారము చేయబడినవైనను వసూలు గాకయున్న బాకీలను వసూలు చేయుటలో ఉపేక్షచేయుటయే ముఖ్యకారణము. ఈసంఘములో నుంచబడిన ధనము విశేషముగా పాయిగాల నుండి వచ్చినదైనను, బాకీలను చెల్లించనివారలపై తాము చర్యగైకొనకుండుటచే తమ ద్రవ్యమే వసూలుకాక, నష్టమైపోవచ్చునని అధికారులు గ్రహించరైరి."

కర్షకేతరసంఘములును, జీతములుసంపాదించువారల సంఘములును, పట్టణములలో బ్యాంకులును మంచి అభివృద్ధిపొందినట్లు చెప్పబడినవి. కొని కర్షకులచేతులలో అప్పులిచ్చు సహకారసంఘములు సరిగా వృద్ధిచెందజాలవనుచు, రిజిస్ట్రారుగారు నివేదికలో కర్షకులవిద్యావిహీనతను అవివేకమును, ధనప్రాబల్యమునకే గౌరవమునిచ్చు సంఘవ్యవస్థలో అస్థిరచాంచల్యమును కారణములుగచూపినారు. ఈపరిస్థితులలో ప్రస్తుతము కర్షకుల ధాన్యముల నమ్ముటకు సహకారవిక్రయ సంఘములను స్థాపించుటయే మార్గమనినారు. ఈసంఘములే కర్షకులను మంచి వ్యవసాయపద్ధతుల నవలంబించి వ్యవసాయము చేయునట్లు చేయవలెననియు, కాని దీనికిముందు సర్కారు క్షేత్రములలో మంచి వ్యవసాయపద్ధతులు మొదట నిర్ణయించబడుటకన్నే గాని, ఈసూచింపబడిన విధానము కొన సాగజాలదనియు రిజిస్ట్రారుగారు వ్రాసినారు.

"జనవాక్యభాషాజ్ఞానమునే
నిర్ణా రతీయుని
ఏమనవలెనా?
ఆతనిని భారతీయుడని
చెప్పదగునా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper
for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రుల లో వానవ్రకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రిక లో ప్రకటనము

Vol. 11. | **Monday 14—9—1936** | *No. 37*

ఫెడరేషనులో సంస్థానములు

ఫెడరేషను సున్నయగునేమోయని సత్యమూర్తి భయము

భారత శాసనసభలో ప్రశ్నల పరంపర

౩౧ ఆగష్టు

భారతశాసనసభయగు అసెంబ్లీ యొక్క సమావేశము ఆగష్టు౩౧ సోమవారమునాడు సర్ అబ్దుర్ రహీంగారి అధ్యక్షతన ప్రారంభమయ్యెను. అనేకులు క్రొత్త సభ్యులు రాజభక్తి ప్రమాణములను స్వీకరించిరి.

ప్రశ్నలసమయమున అనేకప్రశ్నలడుగమరల సత్యమూర్తిగారు ప్రాముఖ్యతవహించిరి.

సుభాష్ బోసుగారు కర్సియాంగ్ జైలులో చేరినతర్వాత వారికి ఇన్ఫ్లుయెంజావచ్చెననియు సాయంకాలము కొద్దిగా జ్వరముతగులుచుండెననియు, మెడికల్ ఆఫీసరు డార్జిలింగు సివిల్ సర్జనుబోసుగారి విషయమై శ్రద్ధవహించుచున్నారనియు, కర్సియాంగుకుపోయినతర్వాత బోసుగారికి ౩ పౌండ్లబరువుతగ్గెననియుభారతప్రభుత్వపు హోంమెంబరుఅగు క్రెయికుగారు సత్యమూర్తిగారి మరొకప్రశ్నకు కలకత్తాలో ఇటలీకన్సల్ జనరల్ చేయుచున్న ప్రచారమును గూర్చి బ్రిటిషు ప్రభుత్వమువారు ఆగ్రహపడగా, ఇప్పుడాప్రచారము నిలిచినదని భారతప్రభుత్వ రాజకీయశాఖాధికారి మెట్కాఫుగారుచెప్పిరి.

ఇదివరకు అసెంబ్లీ అధ్యక్షులవారు అసెంబ్లీ సభ్యులు అసెంబ్లీలో చెప్పిన ఉపన్యాసముల నన్నింటిని పత్రికలలో ప్రకటించుకొనుటకు హక్కులేదని తీర్పు చెప్పియుండిరిగదా! దానిపై ఈతీర్పుచే అసెంబ్లీసభ్యుల వాక్స్వాతంత్ర్యపు హక్కులకు భంగముకలుగుచున్నదోయని కాంగ్రెసు సభ్యులు గోలపెట్టుచుండిన సంగతియు తెలిసినదే. ఆవిషయమై అవినాశలింగంచెట్టిగారిప్రశ్నకు భారతప్రభుత్వపు లామెంబరుఅగు సర్ యన్.యన్. సర్కారు సమాధానమిచ్చుచు, అధ్యక్షునితీర్పుచే అవసరమైన సవరణను అసెంబ్లీయొక్క స్టాండింగు ఆర్డర్లలో చేయదలచితిమని చెప్పిరి.

సత్యమూర్తిగారు, "ఫెడరేషను రాబోవుచున్నదిగనుక, సెక్రెటేరియట్ లో ముఖ్యస్థానముల నన్నిటిని యూరపియులతోనే నింపుట ప్రభుత్వమువారి విధానమా" అని అడుగ, క్రెయికు గారు "నేనా సంగతి ఎప్పుడునూ వినియుండలేదు." అని చెప్పిరి.

తర్వాత విదేశములలో ఇండియాదేశజనులు సహించజాలనట్లు ఇండియాను గూర్చి ఫిలిము పుస్తకములు మున్నగువాటిద్వారా చేయబడుచున్న దుష్ప్రచారవిషయమై జాతిసమితికిచెప్పి ఈదుష్ప్రచారము నంతమొందించవలెనని ఒక సభ్యుడుచేసిన సూచనకు ప్రభుత్వసభ్యుడు సమాధానమిచ్చుచు, జాతిసమితిద్వారా ఇతరదేశములను ఇండియాయొక్కసూచనను వినునట్లు చేయుట కష్టమని ఇండియా ప్రభుత్వమువారు బ్రిటిషుప్రభుత్వమువారివల్ల తెలిసికొనిరనియు, విడివిడిగా ఒక్కొక్కదుష్ప్రచారము తటస్థించినప్పుడు దానివిషయమై ఆయాదేశముల ప్రభుత్వములను అక్కడి బ్రిటిషు రాజకీయాధికారులు తెల్పుచుండుటయే ఎక్కువఫలితము ఉండగలదు కావున అట్లుచేయబడుననియు చెప్పిరి.

ఈరోజు సమావేశములో నాలుగు క్రొత్త చిత్తుచట్టములు ప్రవేశపెట్టబడినవి సర్ యన్. యన్. సర్కారుగారు కంపెనీలచట్టమును సవరించు చిత్తుచట్టమునుగూర్చి సెలక్టుకమిటీవారు వ్రాసినరిపోర్టు సభవారిఎదుట బెట్టి "జనరల్ క్లాజెస్ ఆక్టు" ను శాసనమును రద్దుచేయుశాసనము నొకదానిని ప్రవేశపెట్టిరి కంపెనీలచట్ట సవరణ చిత్తుచట్టములో సెలెక్టు కమిటీవారు చాలమార్పులుచేసిరి

తర్వాత సర్ ఫ్రాంక్ నాయిస్ గారు పరిశ్రమల యజమానులకును ఉద్యోగులకునువచ్చు వివాదములనుగూర్చిన శాసనమునుసవరించు చిత్తుశాసనము ప్రవేశపెట్టిరి. ఈసవరణచే దేశములోని స్టీమరుసర్వీసులును, పవర్ యంత్రములును ఈశాసనముక్రిందికి తేబడుచున్నవి; ఉద్యోగమునుండి తీసివేయబడిన పనివారలుకూడ, ఈ శాసనముక్రింద చేరుదురు. సమ్మెకట్టుటగాని, సమ్మెకట్టిన పనివాండ్రను తొలగించినట్లు ప్రకటించుటగాని నేరమని ప్రకటించబడిన వెంటనే విచారణసంఘము నేర్పరుచవలెనని ఈసవరణ శాసనములో విధించుచున్నది.

సర్ మహమ్మద్ జాఫరుల్లాఖాన్ గారు టిక్కెట్టు పొందకుండ ప్రయాణమును సవరించుశాసనము ప్రవేశపెట్టి టిక్కెట్టులేకుండ రైల్వేలలో ప్రయాణముచేయువారలను శిక్షించుటకై చేయబడిన శాసనమును సెలెక్టు కమిటీకి అప్పగించగోరిరి. డాక్టర్ జియాయుద్దీన్ గారును, శ్రీప్రకాశంగారును, వి.వి.గిరిగారును, దివాన్ బహదర్ శ్రీహరిరావు నాయుడుగారును చట్టమును ౧౯౩౭ఉడి సం॥ రు వరకు ప్రజాభిప్రాయమునకై వదలిపెట్టవలసినదని సూచించిరి. శ్రీప్రకాశంగారు ఉపన్యసించుచు, రైల్వేలు వ్యాపారసంస్థలు కదా! భారతీయ వాణిజ్యసంస్థలవలెనే ఆవియు కొంతధర్మబుద్ధిని వినియోగించుట కంగీకరించి టిక్కెట్లులేకుండ ప్రయాణముచేయువారలను అవసరముక్రింద ఏల్ల వదలివేయరాదు?" అని అడిగిరి. లాల్ చంద్ నవల్రాయిగారు చట్టమును పూర్తిగా నిరాకరించగోరిరి.

ఇంతలో సాయంకాలము నాలుగుగంటలు కొట్టినది. కావున అధ్యక్షులవారు ఉదయమున నిర్ణయించినప్రకారము సత్యమూర్తిగారి అడ్జర్నమెంటు ప్రతిపాదన చర్చగైకొనబడెను. ఇండియన్ సివిల్ సర్వీసుకు అభ్యర్థులను పూర్తిగా పోటీపరీక్ష ఫలితములనుబట్టిగాక, నామినేషను ద్వారా గ్రహించుటకై ఇండియా ప్రభుత్వమువారుచేసిన తీర్మానముపట్ల ఆక్షేపణ తెలుపుటకై అడ్జర్నమెంటు ప్రతిపాదనము ఉద్దేశించబడినది. ౧౯౧౯సం॥పు ఇండియా రాజ్యాంగశాసనప్రకారము ఐ.సి.యస్.అభ్యర్థులను పోటీపరీక్ష ఫలితములనుబట్టిమాత్రమే గ్రహించవలసియుండగా, ౧౯౩౫సం॥పు రాజ్యాంగశాసనము సెలెక్షనుపద్ధతిని కూడా పెట్టినదని సత్యమూర్తిగారు చెప్పిరి. పోటీపరీక్షలవల్ల తగినంతమంది యూరపియులు ఇండియన్ సర్వీసులోకి రాలేకపోయినచో, భారతీయులనే నియమించవలసినదని మూర్తిగారు సూచించిరి.

సర్ మహమ్మద్ యాకూబ్ గారును సర్ యామిన్ ఖాన్ గారును, సెలెక్షన్ పద్ధతియే మంచిదనియు, సగానికిసగం యూరపియులున్ననేగాని హిందూముస్లిం కలహములలో సంతృప్తికరమగు న్యాయములు జరుగవనియు, అట్లు అంతమంది యూరపియులు కావలెనన్నచో నామినే షన్ పద్ధతి కావలెననియు సూచించిరి.

సర్దారు శాంతసింగుగారు ఈధోరణికి ఆశ్చర్యపడుచు యూరపియులుకూడా ఇట్లు కోరరని చెప్పిరి. దలాల్ గారు తమకు నామినేషను పద్ధతి ఆక్షేపణీయము కాదనిరి.

సర్ హెన్రీక్రెయికుగారు సమాధానమిచ్చుచు పోటీపరీక్షలవల్ల తగినంతమంది దొరుకుటలేదని సమాధానమిచ్చిరి.



ఈజిప్టురాజు ఫరూకిగారు

(అంతర్జాతీయ పరిస్థితుల విషమగతిలో ఈ రాజుగారిక్రింద ఈజిప్టుజాతీయపక్ష నాయకుడు మంత్రియై తమదేశమునకు అనుకూలముగునట్లు బ్రిటిషువారితో పూర్వపుసంధిని సవరించినాడు)

గోవిందవల్లభ పంతులుగారు యూరపియులు ఇండియన్ సివిల్ సర్వీసులో సగంస్థానములకు తమలోనుండి మనుష్యులను పంపలేకపోయినారు కాబట్టి ఆస్థానాలను సెలెక్షన్ పద్ధతిచే అసమర్థులైన యూరపియులతో నింపుటకంటె పోటీపరీక్షపద్ధతిచే సమర్థులైన భారతీయులతో నింపుటయే ధర్మమని చెప్పిరి.

డాక్టర్ జియాయుద్దీన్ గారు మాట్లాడబోగా, కాంగ్రెసుసభ్యులు ఇక ఉపన్యాసాలను చాలించవలసినదని ప్రతిపాదనచేసిరి. ప్రభుత్వసభ్యులు దానిని ప్రతిఘటించిరి. కాని చీట్లు తీసికొనగా కాంగ్రెసు వారి ౫౬ అనుకూలముగాను ౫౩ ప్రతికూలముగాను వచ్చుటచే వారలు గెలిచిరి. పిమ్మట సత్యమూర్తిగారి తీర్మానము ఓటుకు పెట్టబడెను. ౫౭ మంది అనుకూలముగాను ౫౨ మంది ప్రతికూలముగాను ఓటిచ్చిరి. కనుక ఈఅభిప్రాయసూచకతీర్మానము గెలిచెను.

సెప్టెంబరు ౧

ఈరోజు ప్రశ్నల సమయమున సత్యమూర్తిగారివే ముఖ్యములు అందొకటి ఫెడరేషనులో చేరుటకు ఎంతమంది సంస్థానాధిపతులు ఇంతవరకు అంగీకరించినారు అనునది. ఆసంగతి ఇప్పుడే చెప్ప వీలుకాదనిరి. ఫెడరేషను ఏ తేదీనుండి అమలుకువచ్చేదికూడా చెప్ప సాధ్యముకాదనిరి. ఫెడరేషను దివాలాఎత్తదుకదా అనే విషయమై సంస్థానాధిపతులతో ఇండియా ప్రభుత్వము వారికి ఉత్తరప్రత్యుత్తరములేవియు జరుగుచుండుటలేదుఅనియుసర్కారుగారుచెప్పిరి.

మరల సత్యమూర్తిగారు వైస్రాయిగారి వివిధ సంస్థానాధిపతులవద్దకు పంపదలచిన రాయబారులు ఇండియా ప్రభుత్వ ప్రతినిధులుగా పోవుచున్నారా లేక వైస్రాయిగారి ప్రతినిధులుగ పోవుచున్నారాఅని అడిగిరి. మెట్కాఫ్ గారు జవాబిచ్చుచు ఆరాయబారులు చక్రవర్తిగారి ప్రతినిధులుగ పోవుచున్నారని చెప్పిరి. ఇంతటితోకూడ సత్యమూర్తిగారు తృప్తిపొందక, ఇంకను ప్రభుత్వసభ్యులకు ఊపిరి తిరుగనీయని ప్రశ్నలను వేయబోగా అధ్యక్షులవారులేచి, ఇట్టి క్లిష్టసమస్యలతో నిండిన విషయములో ప్రభుత్వము చిల్లరచిల్లరగా ప్రశ్నలకుజవాబు చెప్పుటకుబదులు ఒక్కసారి అన్నివిషయములను స్పష్టముచేయు ఒకస్టేటుమెంటు నిచ్చుట మంచిది అని సూచించిరి. అంతటితో ఫెడరేషనులో సంస్థానములు చేరు విషయమును గూర్చిన ప్రశ్నలు ఆగెను.

తర్వాత సత్యమూర్తిగారు ఆటావా ఒడంబడికను రద్దుచేయుటకై ఇండియా ప్రభుత్వము వారు బ్రిటిషుప్రభుత్వమువారి కిచ్చిన నోటీసు యప్రతిని శాసనసభవారికి చూపించగోరిరి. సర్ మహమ్మద్ జాఫరుల్లాఖాన్ గారు అందుకు అంగీకరించక, క్రొత్తగా బ్రిటిషు ప్రభుత్వముతో చేసికొను ఒడంబడికవల్ల ఇతరదేశములతో ఇండియాయొక్క వర్తకమునకు ఎట్టినష్టము వాటిల్లకుండునట్లు చూడగలమని చెప్పి

తర్వాత గాంధిమహాత్ముడు ప్రారంభించిన అఖిలభారత గ్రామ పరిశ్రమ సంఘముయొక్క ఉద్దేశ్యమంతయు గ్రామములలో కాంగ్రెసు ఎడ అభిప్రాయము నాటుకొనునట్లు చేయుటయే కాబట్టి, జిల్లా అధికారులు రహస్యము గమనించుచుండవలెనని ఇండియా ప్రభుత్వపు హోంసెక్రెటరీఅగు హాలెట్ గారు జిల్లా అధికారులకు జారీచేసిన సర్క్యులరును గురించి ప్రశ్నవచ్చెను. దానికి క్రెయికుసమాధానమిచ్చుచు, ఆసర్క్యులరు జిల్లాఅధికారులు గాంధిమహాత్ముని సంఘమునకు తోడ్పడరాదని చెప్పుటలేదనియు, సహకారము కోరబడినచో జిల్లాఅధికారులు అట్లుతోడ్పడుటకు సర్వసంసిద్ధులనియు చెప్పిరి.

ఆఖరుప్రశ్న విశ్వవిద్యా పీఠములలో సైనిక శిక్షణ ఏర్పాటును గురించినది. దీనివిషయములో ఆంధ్ర విశ్వవిద్యా పీఠమువారు కోరిన ద్రవ్య సహాయము చేయబడినదాయని యన్.జి. రంగాగారు అడిగినప్రశ్నకు టోటెన్హాంగారు జవాబిచ్చుచు గతసంవత్సరమున అట్టిదరఖాస్తు ఏదియు రాలేదనిచెప్పిరి. దానిపై సత్యమూర్తిగారు తగులుకొని అనేకప్రశ్నలడుగ, టోటెన్హాంగారు సమాధానమిచ్చుచు ప్రతిసంవత్సరం సైనికశాఖవారికిచ్చు ద్రవ్యసహాయము అంతయు ఖర్చగుటలేదని ఒప్పుకొనుచు, గత ఆర్థికదుస్థితి సంవత్సరములలో ద్రవ్యలోపముచే సహాయము కోరిన కొందరికి సహాయము నిరాకరించబడినదని చెప్పిరి

పిమ్మట టారిఫ్ఫుబోర్డు తీసివేసినందుకు అసమ్మతి ఆక్షేపణ తెలుపుటకై నోటీసిచ్చియుండిన అభినందనపు తీర్మానమును అడ్జర్నమెంటుమోషన్ మధ్యాహ్నము ప్రతిపాదించుటకు అధ్యక్షులవారు తీర్పుచెప్పిరి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.